విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

బుధవారం 05 ఫిబ్రవరి 2025 8 పేజీలు

సహకార రంగాన్ని బలోపేతం చేయాలి

జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : జిల్లాలో సహకార రంగాన్ని బలోపేతం చేసేందుకు సంబంధిత శాఖల వారి అధికారులతో చర్చించి భవిష్యత్ కార్యాచరణతో రానున్న సమా వేశం నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశిం చారు. మంగళ వారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో 19 శాఖల అధికారులతో 5వ తూర్పు గోదావరి జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం కలెక్టర్ పి. ప్రశాంతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ఏలూరు, కాకినాడ, డిసిసిబి సీఈ ఓ లు / జిల్లా పరిషత్ సిఈఓలు, కమిటి మెంబెర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ సహకార సంఘాల 2025 -26 ఏడాది యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ కోఆపరేటివ్స్‌గా ప్రకటించడం జరిగిందన్నారు. ఆ క్రమంలో ఆర్థిక బలోపేతం

▶మిగతా 2లో..

ఆశయం ఘనం...అమలు అంతంత మాత్రం

- ముద్ర రుణాల మంజూరులో బ్యాంకర్ల వెనుకంజ
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యానికి తూట్లు

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: ముద్ర పథకం అమలు పడకేసింది.సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు, వ్యాపారాలు ప్రారంభించాలనుకునే ఔత్సాహికులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ముద్ర యోజనకు బ్యాంకర్ల నుంచి చేయూత కరువైంది. పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి క్షేత్రస్థాయిలో యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం సైతం తరచూ బ్యాంకర్లకు దిశానిర్దేశం చేస్తున్నా తీరు మారడం లేదు.ముఖ్యమంత్రి ప్రతిపాదించిన ఒక కుటుంబం..ఒక పారిశ్రామికవేత్త నినాదం సహకారం కావాలన్నా..ఇది ఎంతో ముఖ్యం.రానున్న మూడు నెలలలోనైనా ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకునేలా బ్యాంకర్లకు కలెక్టర్లు దిశ నిర్దేశం చేయవలసిన అవసరం ఉంది.

మహిళలు, ఎస్.సి.,ఎస్.టి., ఓబీసీలకు లబ్ధి

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, కొత్తగా వ్యాపారం చేయాలనుకునే, విస్తరించాలనే ఆలోచన ఉన్నవారికి నిధులపరంగా ఇబ్బంది పడ కూడదని 2015లో ముద్ర పథకానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు దీని ద్వారా మహిళలు,ఎస్.సి.,ఎస్.టి., ఓబీసీ వర్గాలకు అధిక లబ్ధి చేకూరింది. ఎక్కువ శాతం రుణాలు అందినందున ఆర్థికంగా కొంత పురోగతిలోకి వచ్చారు.

రూ. 20 లక్షల వరకు రుణం

ఈ పథకం క్రింద రూ. 20లక్షల వరకు రుణాలు ఇస్తున్నారు. శిశు విభాగంలో రూ. 50వేల వరకు, కిషోర్ విభాగంలో రూ. 50 వేల నుంచి రూ.5 లక్షల లోపు, తరుణ్ విభాగంలో రూ.5 నుండి రూ.10 లక్షల వరకు రుణాలు మంజూరు చేయాలి. 2024-25 బడ్జెట్లో ఈ పరిమితిని రూ. 20 లక్షలకు పెంచారు.తరుణ్ విభాగంలో రుణం తీసుకుని సక్రమంగా చెల్లింపులు చేసిన వ్యక్తులకు దీనిని వర్తింప చేయాల్సి ఉన్న ప్రోత్సాహం కరువైంది.

లబ్ధిదారుల లక్ష్యం... అమలు తీరు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏలూరు జిల్లాలో 2024 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ 2024 వరకు రూ. 277 కోట్లు రుణాలు అందజేశారు. టార్గెట్ రూ. 660 కోట్లు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకం ద్వారా కేవలం సుమారు 30 శాతం మందికి అప్పు ఇచ్చారంటే బ్యాంకర్ల వైఖరి ఎలా ఉందో అర్థమవుతోంది.మిగతా 70శాతం లక్ష్యాన్ని ఎప్పుడు చేరుకుంటారో అంతు పట్టడం లేదు.

అవగాహన లేక నష్టం

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను

▶మిగతా 2లో..

నిర్వాసితులకు న్యాయం చేయండి

మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర - వేలేరుపాడు : పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన నష్టపోతున్న ప్రతి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ఐటిడిఎ పిఓకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. పోలవరం నిర్వాసితులు ఆర్ అండ్ ఆర్ విషయంలో ఎదుర్కొంటున్న ఫిర్యాదులను స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం తీసుకున్నారు. నిర్వాసితులు ప్రతి సమస్యను తెలియజేయడానికి ఆ కార్యక్రమం ఆర్ అండ్ ఆర్ అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ బృందం అధికారులను కలిసి క్షేత్రస్థాయిలో నిర్వాసిత సమస్యలను తెలియజేశారు. ఏళ్ల తరబడి నిర్వాసితులు ప్రభుత్వాల నిర్ణయాల వలన ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు పూర్తి న్యాయం చేసి ప్రభుత్వాలు చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. పోలవరం ప్రాజెక్టు వలన మండలం మొత్తం ముంపునకు గురవుతుందని అందుకే మండలం మొత్తాన్ని యూనిట్ గా తీసుకుని పునరావాసం కల్పించడంతో పాటు ప్యాకేజీ అందించాలన్నారు. మిగులు భూములను ప్రభుత్వం తీసుకొని నష్టపరిహారం రైతులకు ఇవ్వాలన్నారు. స్థానిక అర్హతలు అన్నీ ఉన్న ప్రాజెక్టు నష్టపరిహారానికి అనర్హులుగా వేల కుటుంబాలను పేర్కొన్నారని ఆ అవకతవకలను

▶మిగతా 2లో..

సివిల్ సప్లైస్ గోదాము తనిఖీ

విశాలాంధ్ర -ఏలూరు: నగర సమీపంలోని వంగూరు సివిల్ సప్లైస్ బఫర్ గోదాము,ఏలూరు మండల స్థాయి గోదాములను మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. గోదాము ఇన్చార్జితో కలిసి రికార్డులను పరిశీలించారు. పేదలకు సంబంధించిన సరుకులను సకాలంలో పంపిణీ చేసేలా చూడాలని ,ఏమైనా అవకతవకలకు పాల్పడినా, అక్రమాలు చేసిన సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. జిల్లా పౌర సరఫరాల మేనేజర్ వి.శ్రీలక్ష్మి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్ ఎస్ ఎస్ రాజుల సమక్షములో ఏలూరు మండల స్థాయి గోదాము నందు ఉన్న నిత్యావసర సరుకుల నాణ్యత, పరిమాణాన్ని పరీక్షించారు. నిల్వ ఉన్న సీజెడ్ రైస్ పై నివేదిక ఇవ్వవలసిందిగా జిల్లా పౌర సరఫరాల అధికారిని జెసి ఆదేశించారు.

ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలి

కలెక్టరు చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని, గ్రాడ్యుయేటు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేటు వీడియోకాన్ఫరెన్స్ నుండి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళి, జాతీయ ఉపాధి హామీ పనులు, అంగన్వాడి సెంటర్లలో చిన్నపిల్లలు ఆధార్ నమోదు, రెవెన్యూ సదస్సులు, తదితర 10 అంశాలపై జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా జిల్లాలో అన్ని మండలాల్లోని సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ గ్రాడ్యుయేటు ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించాలని, మొహమాటా లకు పోతే చర్యలు తీవ్రంగా ఉంటాయని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేటు ప్రాంతాల్లో రాజకీయ పార్టీలు, నేతలకు సంబంధించిన ఫ్లెక్సీలు, హోర్డింగ్ లు, గోడరాతలను పూర్తిస్థాయిలో తొలగించాలన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలు టాయిలెట్లు తదితర వాటిని ఫోటోలు తీసి యాప్‌లో పొందుపరచాలన్నారు. గోకులం షెడ్లును ఇంకా

▶మిగతా 2లో..

అంతర్ జిల్లాల దొంగలు అరెస్ట్

భారీగా చోరీ సొత్తు స్వాధీనం

విశాలాంధ్ర - అమలాపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలులో గత నెల 24వ తేదీన జరిగిన దొంగతనం కేసును జిల్లా ఎస్పీ కృష్ణారావు. నేతృత్వంలోని పోలీసు అధికారులు బృందం ఛేదించింది. నిందితుల నుండి 40 లక్షల రూపాయల విలువైన 449 గ్రాముల బంగారం, 5925 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు వెల్లడించారు. నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తుతో పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఇద్దరు దొంగలను అదుపులోకి తీసుకుని కోర్టుకి తరలించినట్లు ఎస్పీ కృష్ణారావు తెలిపారు.

రాజశేఖరం విజయం తథ్యం

విశాలాంధ్ర -భీమవరం: ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరబత్తుల రాజశేఖరం విజయం తథ్యమని జిల్లా మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం భీమవరం బీ.వీ.రాజు డిగ్రీ కళాశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు ప్రతి 30 మంది ఓటర్లకు కూటమి ప్రతినిధి నియమించి తద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ వారితో కూటమి అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసే విధంగా అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనక్కి తీసుకువెళ్లారని విమర్శించారు. పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, ఏపీఐఐసీ చైర్మన్ జిల్లా టిడిపి అధ్యక్షుడు మంతెన రామరాజు, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, జనసేన జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవింద రావు మాట్లాడుతూ మూడు పార్టీల నాయకులు ఉమ్మడి కార్యాచరణతో సమిష్టి కృషితో ఎన్నికల వ్యూహంతో కలిసి పని చేద్దామన్నారు. గ్రామాలు ప్రాంతాలు వార్డుల వారీగా ఓటర్ల జాబితాను విభజించి అభ్యర్థి విజయానికి శక్తి వంచన లేకుండా పని చేయాలన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, మాజీ మంత్రి పీతల సుజాత తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు శ్రీనివాస్ నామినేషన్

విశాలాంధ్ర-ఏలూరు: తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి ఏలూరుకు చెందిన ములకల శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం ఏలూరు కలెక్టరేట్లో తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి,ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వారికి ఏలూరుకు చెందిన ములకల శ్రీనివాస్ ఒక సెట్ నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. అభ్యర్థి ములకల శ్రీనివాస్‌తో రిటర్నింగ్ అధికారి ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

క్యాన్సర్ నివారణకు అవగాహన

విశాలాంధ్ర-కాళ్ళ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారి డాక్టర్ సరాబు సునీల్ అధ్యక్షతన ప్రపంచ కాన్సర్ దినోత్సవం ర్యాలీ, సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సధస్సులో డాక్టర్ సునీల్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు ఎక్కువగా తీసుకోవడం, బయట ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వలన , ఒక్కసారి వాడిన వంట నూనెను మరల వాడిన ఆహారపదార్థాలను వాడడం వలన కాన్సర్ వ్యాధి ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నదని ఆయన తెలియజేశారు. సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ సర్వే చేస్తున్నారని, సర్వికల్ కాన్సర్, నోటి కాన్సర్, వెజినల్ కాన్సర్, రొమ్ము కాన్సర్ వ్యాధులను గుర్తిస్తారని, వారిని పీ హెచ్ సీ కి రిఫర్ చేస్తారని వారికి సరైనా చికిత్సను అందిస్తామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. అనంతరం జరిగిన ఆశ డే సమావేశంలో ఉత్తమ వైద్య అధికారి అవార్డును పొందిన వైద్యాధికారి డాక్టర్ సరాబు సునీల్‌ను వైద్యాధికారులు, ఆసుపత్రి సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్లు డి. సునీత, టి. భావన, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జగ్గవరపు సీతారెడ్డి వర్ధంతి

విశాలాంధ్ర-చింతలపూడి : గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాల వల్ల పేద కుటుంబాలకు ఎన్నో వైద్య సేవలు ఉచితంగా అందుతున్నాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ పూర్వ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి అన్నారు. గత సంవత్సరం కన్నుమూసిన ఎర్రంపల్లి వాస్తవ్యులు జగ్గవరపు సీతారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా కుటుంబసభ్యులు మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తారెడ్డి మాట్లాడుతూ సీతారెడ్డి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ఎర్రంపల్లి లయన్స్ క్లబ్ సమన్వయం చేసిందని , సత్తుపల్లి, ఏలూరు జంగారెడ్డి గూడెం నుండి వైద్యనిపుణులు వచ్చి వైద్యసేవలు అందించారని తెలిపారు. ఎర్రంపల్లి లయన్స్ క్లబ్ ఫంక్షన్ హాలులో ఫిబ్రవరి 3 ఉదయం పది గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ గుండె , నేత్ర, మధుమేహం, వైద్యనిపుణులు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. మొత్తం

180 మంది గ్రామీణులకు ఉచిత సేవలు అందించారు. 165 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించారు. ముప్పై మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు చేసేందుకు ఎంపిక చేశారు. డెబ్బై మందికి కళ్లజోళ్లు అందజేసేందుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఒక మహిళతో సహా 28 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో జగ్గవరపు ముత్తారెడ్డి, జంగా చెన్నకేశవ రెడ్డి , ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్, యు.కె. నుండి ప్రత్యేకంగా వచ్చిన డా.ఆదినారాయణ రెడ్డి (లండన్), లయన్స్ క్లబ్ సభ్యులు , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బలోపేతం చేయాలి

(1వ పేజీ తరువాయి)

దిశగా విజన్ 2047ను అనుసరించి అనుకూలత కలిగిన కార్యకలాపాలపై ప్రతిపాదన చేయాల్సి ఉందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో ఉపాధి అవకాశాలు మరింత మెరుగు పరచడానికి రుణాలు మంజూరు చేయడం ద్వారా కౌలు రైతులకు, పాడి పరిశ్రమ రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం సహకార రంగాన్ని బలోపేతం చేసేందుకు అమలు చేస్తున్న పథకాల పురోగతి, జిల్లా యంత్రాంగం తరపున చేపట్టిన కార్యక్రమం వివరాల నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. కోఆపరేటివ్ కమీషనర్ మరియు రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ ద్వారా జిల్లాలో లక్ష్య కార్యక్రమాల అమలు కోసం వార్షిక ప్రణాళికను సిద్ధం చెయ్యాలన్నారు. జనవరి నెలలో వార్షిక ప్రణాళిక పై చర్చ, ఫిబ్రవరిలో డిజిటలై జేషన్ కౌలు రైతులకు రుణాలు , మార్చిలో స్టూడెంట్స్ అవగాహన కార్యక్రమాలు, ఏప్రిల్ నెలలో హెల్త్ క్యాంపు ఏర్పాటు , డ్వాక్రా సంఘాలతో, మే నెలలో ప్యాక్స్ సొసైటీ శిక్షణ, జూన్ నెల లో చేనేత సహకార సంఘాలకు , జూలైలో మత్స్య సహకార సంఘాలకు కార్యశాల , ఆగస్ట్ నెలలో జిల్లా కోపరేటివ్ సహకార బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక చేకూర్పు , సెప్టెంబరు లో యువతకు అవగాహన కార్యక్రమాలు , అక్టోబర్ నెలలో డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కార్యశాల , నవంబర్ నెలలో సర్వీస్ ప్రొవైడర్ బ్యాంకింగ్, క్రెడిట్ సొసైటీ సెమినార్ , డిసెంబరు నెలలో డిసిసిబి ఆధ్వర్యంలో సహకార సంఘాలు కు కార్యశాల నిర్వహించనున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేస్తూ ఫలవంతమైన చర్యలు చేపట్టాలని అందుకు మండలానికి ఒక మోడల్ సహకారం సంస్థను పరిగణన లోనికి తీసుకోవాల న్నారు. ఈ సమావేశంలో 19 శాఖలకు చెందిన అధికారులు జిల్లా కోపరేటివ్ అధికారి ఎం. జగన్నాథరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, పశుసమర్థక శాఖ అధికారి కే. శ్రీనివాసరావు, ఏలూరు జడ్పీ సీఈవో సుబ్బారావు, కాకినాడ జడ్పీ డిప్యూటీ సీఈవో రాంగోపాల్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాటించాలి

(1వ పేజీ తరువాయి)

మొదలు పెట్టని వాటిని వెనువెంటనే ప్రారంభించాలని, రైతులకు అవగాహన కల్పించి ఎక్కువ షెడ్లు నిర్మాణం జరిగేలా చూడాలన్నారు.

జిల్లాలోని అంగన్వాడి పిల్లల ఆధారు నమోదుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి వర్కర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సిడిపివోలు అంగన్వాడి కేంద్రములోని పిల్లల తల్లిదండ్రులకు తెలియజేసి పిల్లలకు నూటికి నూరుశాతం ఆధారునమోదు చేయించాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, డ్వామా పిడి డాక్టర్ కె.సి. హెచ్. అప్పారావు, జిల్లా వార్డు,గ్రామ సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.భానూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయండి

(1వ పేజీ తరువాయి)

సరిచేసి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. గతంలో గిరిజనులకు భూమికి భూమి ఇచ్చినా అవి అనేకచోట్ల ఆ భూయజమానులతో గొడవలు జరుగుతున్నా యని, వాటిని సరిదిద్దాలన్నారు. 2017వ సంవత్సరంలో పెట్టిన కటాఫ్ తేదీతో సంబంధం లేకుండా తరలించే నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ప్యాకేజీ ఇవ్వాలన్నారు. పునరావాస ప్రాంతంలో ఇల్లు పంపకాల విషయంలో సరైన విధానం అవలంబించాలన్నారు. వేల కుటుంబాలను ఒకే చోట(పల్లవారిగూడెం) పునరావాసం కల్పిస్తున్నా రని, దానికి అనుగుణంగా ఉపాధి చూపించా లన్నారు. పోలవరం వలన నష్టపోతున్న కుటుంబాలకు అందించే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, ట్రక్కర్ వేల్యూ, భూ విలువలు, ఇతర ప్యాకేజీలు అన్నీ ఒకేసారి ఇచ్చి తరలించాలన్నారు. ఇటీవల తొలగించిన జగన్నాథపురం గ్రామానికి చెందిన 140 కుటుంబాలు, నడిగొమ్ము కాలనీ 23 కుటుంబాలు, వేలేరుపాడు సెంటర్లో 94 కుటుంబాలకు ప్యాకేజీ వర్తింప చేయాలన్నారు. నిర్వాసితులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య ప్రభుత్వానికి తెలియజేయాలని పిఓ గారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎండి మునీర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కారం దారయ్య, సన్నేపల్లి సాయిబాబు, మండల కార్యదర్శి బాడిశ రాము, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎర్ర మధు, మడివి కామయ్య, బంధం నాగేశ్వరరావు, కంకాల గంగరాజు, బంధం అర్జున్, పెర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంతంతమాత్రం

(1వ పేజీ తరువాయి)

ప్రోత్సహించాలని పదేపదే ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిస్తున్నా బ్యాంకులు మాత్రం యువతకు రుణాలు ఇచ్చేందుకు వెనుకంజ వేస్తున్నాయి. ఈ రుణాలపై యువత, మహిళలకు పెద్దగా అవగాహన కల్పించడం లేదు.కొందరు దరఖాస్తు చేసినా సరైన వ్యాపార ప్రణాళిక లేనందున తిరస్కరిస్తున్నట్లు బ్యాంకర్లు సమాధానం ఇస్తున్నారు. మండల, జిల్లాస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టి బ్యాంకర్లను అనుసంధానించినప్పుడే ప్రభుత్వాల లక్ష్యం నెరవేరుతుంది.

చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర-ఏలూరు: సర్ సి ఆర్ రెడ్డి అటానమస్ కళాశాల రాజనీతి శాస్త్రం,అర్థశాస్త్రం, చరిత్ర, ఐ.క్యూ.ఏ.సి విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం "భారతదేశంలో చట్టాలపై అవగాహన" అనే అంశంపై అతిథి ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి రిసోర్స్ పర్సన్‌గా విచ్చే సిన అద నపు ఎస్.పి. ఎన్.సూర్య చంద్రరావు మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న చట్టాలు ఏవిధంగా పనిచేస్తున్నాయో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.ఎ. రామరాజు మాట్లాడుతూ చట్టాల ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల కరస్పాండెంట్ డా.కె.ఎస్. విష్ణుమోహన్ మాట్లాడుతూ ఇలాంటి అతిథి ఉపన్యాసాలు అనేకం ఏర్పాటు చేసి విద్యార్థు లకు చైతన్యం కల్గించడమే కాకుండా వారిలో ఉన్నటువంటి నైపుణ్యాలను వెలికితీయాలని సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె. విశ్వేశ్వరరావు, రాజనీతి శాస్త్రం,అర్థశాస్త్రం,చరిత్ర విభాగాధ్యక్షులు, ఐ.క్యూ.ఏ.సి కో-ఆర్డినేటర్ డా.జి.రాము, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - పాలకోడేరు : ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న క్యాన్సర్ మహమ్మారిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, క్యాన్సర్ లక్షణాలను ముందుగా గుర్తిస్తే క్యాన్సర్ ను సులభంగా నివారించుకోవచ్చు అని పాలకోడేరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సి. హెచ్.వి.రంగంనాయుడు అన్నారు. మండల కేంద్రమైన పాలకోడేరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద క్యాన్సర్ వ్యాధిపై డాక్టర్ రంగం నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీని నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రంగం నాయుడు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలి అన్నారు. తమ సిబ్బంది ప్రతి ఇంటికి వచ్చి క్యాన్సర్ లక్షణాలను తెలపటం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ధూమపానం చేయడం వల్ల, పొగాకు ఉత్పత్తులను నమలడం వల్ల, సరిపడని కట్టుడు పళ్ళు కట్టించుకోవడం వల్ల ఒకే రకమైన క్యాన్సర్ వస్తుందని, బాలింతలు సరిగా తల్లిపాలు ఎక్కువ కాలం ఇవ్వకపోయినా రొమ్ము కట్టి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందన్నారు. ఆరోగ్యవంతమైన ఆహారం, వ్యాయామం, వ్యక్తిగత పరిశుభ్రత, సాధ్యమైనంత వరకు ఎక్కువ కాలం పిల్లలకు పాలు ఇవ్వడం ద్వారా క్యాన్సర్ రాకుండా నివారించుకోవచ్చు అన్నారు. ఈ ఒక అవగాహన కార్యక్రమంలో మరొక వైద్యురాలు డాక్టర్ స్వర్ణ నిరంజని, సిహెచ్ఓ సత్యనారాయణ, పీహెచ్ఎన్ కుమారి, సూపర్వైజర్లు శంకర్, అమ్మాజీ, ఆశ కార్యకర్తలు, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సిసిఎల్ ఆప్షన్ ఇవ్వండి

విశాలాంధ్ర -భీమవరం: ముఖ ఆధారిత అటెండెన్స్ యాప్ లో సిసిఎల్ ఆప్షన్ ఇవ్వాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.ప్రకాశం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి వందరోజుల యాక్షన్ ప్లాన్ సెలవు దినాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు సీసీఎల్ మంజూరు చేస్తామని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని కోరారు. ముఖ ఆధారిత అటెండెన్స్ యాప్ లో సిసిఎల్ దరఖాస్తుకు ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలని కోరారు. ఆరు నెలల లోపే సిసిఎల్ ఉపయోగించుకోవాలని సెలవు నిబంధనలలో ఉందని తక్షణమే దీనిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ధర్మాజీగూడెం మాజీ ఎస్సై కత్తుల రత్తయ్య మృతి

విశాలాంధ్ర-లింగపాలెం: నేరస్తుల గుండెల్లో దడ పుట్టించి, లా అండ్ ఆర్డర్ను తనదైన శైలిలో నిర్వహిస్తూ, న్యాయాన్ని కాపాడ టంలోనూ, పేదలకు అండగా నిలబడటం లోను ప్రత్యేక గుర్తింపు పొందటమే కాక పోలీసు ఉద్యోగాలలో చేరేందుకు అనేక మందికి ప్రోత్సాహం అందించి పోలీసు అధికారుల, ప్రజల అభిమానాన్ని చురగొన్న రిటైర్డ్ ఏఎస్సైగా పనిచేసిన పి.రత్తయ్య(85) అలియాస్ కత్తుల రత్తయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన మృతి అభిమానుల్లో తీవ్ర ఆవేదన కలిగించింది.ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మొదటిలో ధర్మాజీ గూడెంలో ఎస్సైగా పనిచేశారు. ఆ సమయంలో ఈయన ధైర్యసాహసాలను చూసి కత్తుల రత్తయ్యగా ప్రజలు అభిమానంగా పిలిచేవారు. ప్రజలు అభిమానంగా పిలుచు కొన్న పేరే చిరస్థాయిగా నిలిచింది. ధర్మాజీగూడెం లింగపాలెం మండల ప్రాంతాలలో ఈయన పేరు అంటే తెలియని వారు లేరు. ఉద్యోగం చేసి ఎన్నో దశాబ్దాలు గడిచినా ఈ ప్రాంతంలో ఈయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈయన ఉద్యోగం చేసే సమయంలో ధర్మాజీగూడెంలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారనే పేరు ఉంది. ఈ ప్రాంతంలో క్వారీ గోతులు ఎక్కువగా ఉండేవి. సరైన దారులు ఉండేవి కాదు. అటువంటి సమయంలో బుల్లెట్ పై తిరుగుతూ ప్రజల ఫిర్యాదులను పరిష్కరించ డంతోపాటు అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఈ ప్రాంతంలో నివారించారు. ఈయన ధర్మాజీగూడెంలో ఉద్యోగం చేసే సమయంలో ఎస్వీ రంగారావు కత్తుల రత్తయ్యగా నటించిన సినిమా ఎక్కువ ప్రాచుర్యం పొందింది. ఆ సమయంలో ఎస్ఐ ధైర్య సాహసాలను చూసి ఈయనను అభిమానంతో కత్తుల రత్తయ్యగా పిలిచేవారు. ఆనాటి నుంచి ఈపేరే ఈయనకు సొంత పేరుగా మారింది. ఈయన మృతి చెందారనే వార్త తెలుసుకున్న ఈ ప్రాంత ప్రజలు ఈయన సేవలను గుర్తు చేసుకుని, కొనియాడుతూ నివాళులర్పించారు.

6న పిడిఎస్ బియ్యం వేలం

విశాలాంధ్ర -భీమవరం: జిల్లాలో నిల్వ ఉన్న 48.330 మెట్రిక్ టన్నుల పిడిఎస్ రైస్ను ఫిబ్రవరి 6న బహిరంగ వేలం వేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ 6ఎ కేసుల్లో సీజ్ చేయబడిన 48.330 మెట్రిక్ టన్నుల పిడిఎస్ రైస్ (ప్రజా పంపిణీ బియ్యాన్ని) జిల్లాలోని ఉండి యం.ఎల్.యస్ పాయింట్లో నిల్వ చేయడం జరిగిందన్నారు. విచారణ అనంతరం 6ఎ కేసులు ముగియడంతో సీజ్ చేయబడిన ప్రజా పంపిణీ బియ్యాన్ని కిలో ఒక్కింటికి రూ.20 చొప్పున ధర నిర్ణయించి బహిరంగ వేలం ద్వారా అమ్మకానికి ఉంచినట్లు తెలిపారు. ఫిబ్రవరి 6వ తేదీ ఉదయం 11.00 గంటలకు ఉండి ఎం ఎల్ ఎస్ పాయింట్ వద్ద బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన వ్యాపారస్తులు జీఎస్టీ లైసెన్స్ కలిగి ముందుగా రూ.5,000 ధరావత్తు సొమ్మును చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేలంలో హెచ్చు పాటదారునికి సరుకును అప్పగిస్తామన్నారు. వేలం పాట వాయిదా వేయుట, నిలుపుదల చేయుట, పూర్తిగా రద్దు చేయుటకు జిల్లా యంత్రాంగానికి అధికారాలు ఉన్నాయని జాయింట్ కలెక్టర్ తెలిపారు.

మానవత ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్

విశాలాంధ్ర- ఉంగుటూరు : ప్రణాళికా బద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని మానవత రాష్ట్ర అభివృద్ధి కమిటీ కన్వీనర్ సాగిరాజు జానకీ రామ రాజు విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం కాగుపాడు హైస్కూల్ పదవతరగతి విద్యార్థులకు మానవత నిర్వహించిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో ఆయన విద్యార్థు లకు పలు సూచనలు చేశారు. పదవ తరగతిలో ప్రతిభ కలిగిన ఆరుగురు విద్యార్థులకు ఈ సందర్భంగా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం తాతిన వెంకన్న బాబు, మానవత రీజియన్ చైర్మన్ పుప్పాల గోపి,వైర్మన్ గుణ్ణం బులిబ్బాయ్, కడియాల చిట్టిబాబు, వంకిన ప్రతాప్, శీతాల సత్యనారాయణ, గంజి రవి కుమార్,కోనే వీర వెంకట సత్యనారాయణ, సర్వేశ్వరరావు,వంశీ సుబ్బరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉంగుటూరు హైస్కూల్ లోకూడా కెరీర్ గైడెన్స్ నిర్వహించి ప్రతిభ కలిగిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హెచ్ఎం మీనా కుమారి అధ్యక్షత వహించారు.

పేదలకు ఇల్లు దక్కే వరకు పోరాడుతాం

సీపీఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్

విశాలాంధ్ర-ఏలూరు : పేదలకు ఇళ్ళు దక్కేవరకు పోరాడుతూనే ఉంటామని సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ పేర్కొన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ),ఏలూరు 29వ డివిజన్లో జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొండేటి బేబి,గొర్లె స్వాతి ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఇంటి స్థలాలను పెంచి ఇవ్వాలని అర్జీల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా పేదవాడికి సొంత ఇల్లు దక్కడం లేదని విచారం వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంలో పేదవాడికి సొంతింటి కలను నెరవేరుస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఆలస్యం చేయకుండా తక్షణమే గత ప్రభుత్వం పట్టణ ప్రాంత పేదలకు ఇచ్చిన సెంటు భూమిని రెండు సెంట్లుగా,గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు గా మార్పు చేసి,ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా జనవరి 27వ తేదీ నుండి జరుగుతున్న అర్జీల నమోదు కార్యక్రమం ఈనెల 10వ తేదీన జిల్లా కలెక్టర్ కి అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో లబ్ధిదారులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొండేటి బేబీ మాట్లాడుతూ ఇళ్ల స్థలాలను లబ్ధిదారులకు తక్షణమే అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుని,ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గత తొమ్మిది రోజులుగా అర్జీల నమోదులో అనేక మంది తమకు సొంత ఇల్లు మంజూరు కాలేదని అనేక సార్లు దరఖాస్తు చేసినా ప్రభుత్వాలు స్పందించలేదని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా సమితి సభ్యులు బళ్ల కనక దుర్గారావు,మావూరి విజయ తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు - బలివే రహదారిని పరిశీలించిన మంత్రి సారధి

విశాలాంధ్ర- నూజివీడు :మహాశివరాత్రి పర్వదినం దగ్గర పడుతుండడంతో నూజివీడు నియోజకవర్గం లోని ముసునూరు మండలం బలివే రామలింగేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులు ప్రయాణించే క్రమంలో ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేలా రహదారులను అభివృద్ధి చేయాలని మంత్రి పార్థసారధి అధికారు లకు సూచించారు. మంగళవారం మంత్రి సారధి నూజివీడు నుంచి బలివే వరకు ఉన్న ప్రధాన రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖ అధికారులతో మంత్రి సారధి రహదారుల అభివృద్ధి పనులను శివరాత్రి పర్వదినము లోగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం నూజివీడు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ అక్కినేని చందు ఇంటి వద్ద పోతి రెడ్డిపల్లి గ్రామ తెలుగుదేశం నాయకులు, గ్రామస్తులతో కొద్దిసేపు మంత్రి సారధి ముచ్చటించారు.

ఏఐఎస్ఎఫ్ నాయకుడు మాధవ్ను తక్షణమే విడుదల చేయాలి

విశాలాంధ్ర-లింగపాలెం: ఈనెల 1న అన్నమయ్య జిల్లా సమ్మెపల్లిలో జరిగిన చంద్రబాబు బహి రంగ సభలో విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని కోరిన ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మాధవ్ ను అక్రమంగా అరెస్టు చేశారని, తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా కార్యదర్శి డి. శివకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం లింగపాలెంలో మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక విధంగా, అధికారంలోకి రాగానే మరో విధంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, గత ప్రభుత్వంలో మదనపల్లి ప్రాంతంలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఆపాలని, రాయలసీమ ప్రాంత విద్యార్థులు డాక్టర్ చదవాలంటే భయపడుతున్నారని, చంద్రబాబు బహిరంగ సభలో ఏఐఎస్ఎఫ్ నాయకులు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం అందిస్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఏఐఎస్ఎఫ్ నాయకులను అక్రమ అరెస్టులు చేసిన అన్నమయ్య జిల్లా ఎస్.పి.ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మాధవ్ను రిమాండ్ నుండి విడుదల చేయాలని,లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ లింగపాలెం మండలం అధ్యక్షులు సమీర్, కార్యదర్శి కె.సంతోష్, ఎం. సంతోష్, నాగబాబు, ఈశ్వర్ పాల్గొన్నారు.

విద్యార్థులపై జగన్ కపట ప్రేమ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : కళాశాలల విద్యార్థులపై కపట ప్రేమ చూపిస్తున్న జగన్ రెడ్డిని, వైసీపీని రాష్ట్ర విద్యార్థి లోకం అసహ్యించుకుంటుందని, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ చేయడానికి ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకు రాని విద్యార్థులు, జగన్ రెడ్డి అధికారంలో నుండి దిగిన తర్వాత గుర్తుకు వచ్చారా అని ఆమె ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్మెంట్ చేయకపోవడంతో తల్లిదండ్రులు అప్పులు చేసి ఫీజులు కట్టారని పేర్కొన్నారు. విద్యార్థులపై జగన్ రెడ్డి కపట ప్రేమ చూపిస్తున్నారని తెలిపారు. తన రాజకీయ పబ్బం గడుపుకోవడానికి విద్యార్థులను అడ్డం పెట్టుకొని, మొసలి కన్నీరు కారుస్తూ, కల్లబొల్లి మాటలు చెప్పి, ఫీజు పోరు అని డ్రామాలకు తెరలేపుతున్నాడని మేఘలాదేవి విమర్శించారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల నియామకంతో కూటమిలో రగడ

విశాలాంధ్ర-టి నరసాపురం: మండలంలోని మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ల ఉద్యోగ నియామకాలు వివాదాస్పదంగా మారాయి. 15 గ్రామ పంచాయతీల్లో 18 ఫీల్డ్ అసిస్టెంట్ల నియామకాల్లో కూటమి నేతల మధ్య వివాదం మొదలైంది. ఉద్యోగాల కేటాయింపు విషయంలో అధికార టిడిపి, జనసేన, బిజెపి నేతలు తాము చెప్పిన వారినే నియమించాలని అధికారుల వద్ద పట్టుబట్టడంతో ఎవరికి కేటాయించాలో తెలియక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటివరకు అంతర్గతంగా జరిగిన ఫీల్డ్ అసిస్టెంట్లు నియామకంలో కూటమి నేతల మధ్య ఆధిపత్య పోరు తారాస్థాయికి చేరింది. ఇప్పటికే ఐదు పంచాయతీల్లో ఐదుగురిని నియమిస్తూ అధికారులు నియామక పత్రాలు జారీ చేయగా అందరి నియామకాలు నిలిపివేస్తున్నట్లు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేసిన ప్రకటనతో ఈ అంశం మండలంలో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మండలంలో 15 పంచాయతీల పరిధిలో పనిచేస్తున్న ఉపాధి హామీ సిబ్బంది 18 మందిలో 15 మంది రిజైన్ చేయగా ముగ్గురు పనిచేయడం లేదు. వారిని విధుల నుండి తొలగించాలని ఉన్నతాధికారులకు పంపినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో మండలంలోని కూటమి నేతలు తమ ఆధిపత్యం కోసం ఎవరికి నచ్చిన పేర్లు వారు సూచించినట్లు తెలుస్తుంది. చివరకు టిడిపి కి 10, జనసేనకు 6, బిజెపికి 2 పంచుకునే విధంగా పలుమార్లు నేతల మధ్య పంచాయతీ జరిగినట్లు పలువురు చెబుతున్నారు. గత నెలలో అల్లంచర్ల రాజుపాలెం, వెలగపాడు, రాజుపోతేపల్లి, బంధంచర్ల, తిరుమలదేవిపేట పంచాయతీ లకు చెందిన ఐదుగురిని నియమిస్తూ ఎంపిడీఓ నియామక పత్రాలు జారీ చేయడంతో స్థానిక శాసనసభ్యులు చిర్రి బాలరాజు టి నరసాపురం మండలంలో 18 ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగ నియామకాలు ఎమ్మెల్సీ ఎన్నికలు కారణంగా వాయిదా వేస్తున్నట్లు తరువాత పరిశీలించి నియామకాలు చేపడతామని స్వయంగా మీడియా ద్వారా ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. ఉద్యోగాలు పొందిన ఐదుగురు ఫీల్డ్ అసిస్టెంట్లు వారి పంచాయితీల్లో ఉపాధి పనులు ప్రారంభించారు. వారి నియామకాలు కూడ నిలిపివేస్తున్నట్లు ఎంఎల్ఏ ప్రకటనతో వారు అయోమయంలో పడ్డారు. నియామక పత్రాలు అందజేసి ఉద్యోగంలో చేరిన తమను ఎలా తొలగిస్తారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొంత కాలంగా ఫీల్డ్ అసిస్టెంట్లు లేక పనులు జరగడం లేదని ఉపాధి కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్వరగా ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించి ఉపాధి పనులు ప్రారంభించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయం పై వివరణ కోరగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నియామకాలు చేస్తామని తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మెజార్టీయే లక్ష్యంగా కూటమి నేతలు కృషి చేయాలి

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజార్టీయే లక్ష్యంగా కూటమి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని ఎమ్మెల్సీ ఎన్నికల ఏలూరు

నియోజకవర్గ టిడిపి పరిశీలకురాలు ఆచంట సునీత, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపునిచ్చారు. ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో తిరుగులేని విజయబావుటా ఎగరవేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే బడేటి చంటి సారధ్యంలో కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు శ్రమిస్తున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం ఏలూరు పవర్‌పేటలోని పార్టీ కార్యాలయంలో టిడిపి డివిజన్ ఇన్చార్జులు, ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే బడేటి చంటి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మెల్సీ ఎన్నికల ఏలూరు నియోజక వర్గ టిడిపి పరిశీలకురాలు ఆచంట సునీత ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ డివిజన్ ఇన్ఛార్జులు, కార్పొరేటర్లు కూటమి పార్టీల్లోని నాయకులతో డివిజన్ల వారీగా ఒక కమిటీని ఏర్పాటు చేసి పట్టభద్రులైన ఓటర్లను కలిసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ఘన విజయానికి అందరూ సమిష్టి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ పరిశీలకులు వలీ, కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నగర అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఈకెవైసీ పదోతేదీ లోపు పూర్తి చేయాలి

విశాలాంధ్ర - గణపవరం: వరి పండించే రైతులు ఈ పంటల నమోదు ఈకెవైసీ తప్పనిసరిగా ఈనెల 10వ తేదీ లోపు పూర్తి చేయాలని పశ్చిమ గోదావరి జిల్లా వ్యవసాయ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు అన్నారు.

మంగళవారం గణపవరం మండలం పిప్పర రైతు సేవా కేంద్రం పరిధిలోని పంటపొలాల వివరాలను పరిశీలించారు.ఈ పంట సూపర్ వైజరీ చెక్ రికార్డ్స్ వెరిఫికేషన్స్‌పై జిల్లా వ్యవసాయ అధికారి సంతృప్తి వ్యక్తం చేశారు. మండల వ్యవసాయ అధికారి యర్రంశెట్టి వెంకట సత్యనారాయణ ప్రసాద్ మాట్లాడుతూ గణపవరం మండలంలో మొత్తం 11,700 ఎకరాల వరి సాగుకు గాను 11287(96%) ఎకరాల పంట నమోదు జరిగిందని, మిగిలినది కూడా వీలైనంత తొందరగా పూర్తి చేయాలన్నారు. మండలంలో 6425 రైతులకు గాను 2184 (35%) మాత్రమే ఈ కెవైసీ పూర్తయ్యింది అని అన్నారు. మిగిలిన రైతులందరూ ఈ నెల 10వ తేదీ లోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న వ్యవసాయ సహాయకులు అధికారులు పాల్గొన్నారు.

భీమవరం యువకుడికి గోల్డ్‌మెడల్

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : పశ్చిమగోదావరి జిల్లా భీమవరం యువకుడు జాతీయ స్థాయిలోపటిల్ బ్యాడ్మింటన్లో గోల్డ్ మెడల్ సాధించి, తెలుగువారి సత్తా చాటాడు. భీమవరం మండల పరిధి గుట్లపాడు

గ్రామానికి చెందిన రామాయణం పల్లారావు, శాంతమ్మ దంపతుల కుమారుడు దుర్గారావు ఇటీవల రాజస్థాన్ ఎస్ బి కె ఎఫ్ పటిల్ బ్యాడ్మింటన్ జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి, తిరిగి మంగళవారం తన స్వగృహానికి వచ్చిన సందర్భంగా తన కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు, తల్లిదండ్రులు తన తనయుడు సాధించిన విజయానికి ఆనందంతో పులకించిపోయారు.

ఉద్యోగావకాశాలు కల్పించండి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: జిల్లాలోని యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో చేయూతనివ్వాలని 1ఎం 1బి ప్రతినిధులకు కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి 1ఎం1బి (వన్ మిలియన్ వన్ బిలియన్) స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో సమావేశమై జిల్లాలోని యువతకు ఉపాధి అవకాశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని యువతీ యువకులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణను అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యతను చేపట్టాలని సూచించారు. జిల్లా యంత్రాంగం నుండి మీ సంస్థకు అవసరమైన సహాయ సహకారాలను అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రెండు, మూడు మండలాల్లో మహిళలు ఉపాధి కొరకు ఎక్కువగా విదేశాలకు వలసలు వెళ్తున్నారని ఈ సందర్భంగా ప్రస్తావించారు. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని వివిధ నైపుణ్యాభివృద్ధి కోర్సుల ద్వారా శిక్షణను

అందించాలని సూచించారు. 1ఎం1బి సంస్థ డైరెక్టర్ అభిరామ్ మాట్లాడుతూ స్కిల్ అండ్ జాబ్ రెడీనెస్ కొరకు మా సంస్థ పనిచేస్తుందని, జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో యువతకు మంచి ఉపాధి అవకాశాలను కల్పించడం లక్ష్యంగా పనిచేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో ప్రోగ్రాం మేనేజర్ రెహేమ, జిల్లా హెడ్స్ జాన్, సాగర్ పాల్గొన్నారు.

అలరించిన రేలారే రేలా

విశాలాంధ్ర-ఆగిరిపల్లి: రథసప్తమి సందర్భంగా ప్రముఖ జానపద గాయకులు,నంది అవార్డు గ్రహీత శ్రీదామోదర గణపతి రావుచే రేలారే రేలా కార్యక్రమం కన్నులపండువగా నిర్వహించారు. ఆగిరిపల్లి బస్టాండ్ వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి సహకరించిన ఎస్.టి.యు. నాయకులు సి హెచ్ ఆర్ఎస్ సురేష్ కుమార్, తాడి నరసింహారావు, యువ నాయకుడు అంకం వెంకటేశ్వరావుకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. సూచనలు సలహాలు అందించిన తాడి ప్రసాద్‌కి,అబ్దుల్ హక్ బాయ్‌కి, ఎస్టియు ఆగిరిపల్లి మండల అధ్యక్షులు మక్కే వేణుగోపాలరావు, ప్రధాన కార్యదర్శి కొవ్వలి కోటమ్మకు ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆటో యూనియన్ నాయకులు

విశాలాంధ్ర-జీలుగుమిల్లి: జీలుగుమిల్లి జగదాంబ ఆటో యూనియన్ అధ్యక్షులుగా దేవుడు శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జీలుగుమిల్లిలో జగదాంబ ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షులుగా కేసు బోయిన సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా ఎం.సాయికుమార్, ట్రెజరర్‌గా అందుగుల గిరీష్ వర్మ, ప్రధాన కార్యదర్శిగా గుల్ల రాజేష్, జాయింట్ కార్యదర్శిగా మేకల దుర్గారావు ఎన్నికైనట్లు వారు తెలిపారు .అనంతరం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిర్రి బాలరాజుని కలిశారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు

పాటించి జాగ్రత్తగా ఆటోలు నడపాలని బాలరాజు సూచించారు. కార్యక్రమంలో దాసరి ఏసు, మేకల శ్రీను , లక్ష్మీపతి, పుల్లారావు, సత్యనారాయణ, రామారావు తదితర ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్‌ను గెలిపించుకుందాం



విశాలాంధ్ర - పాలకొల్లు: ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపు ఇప్పటికే ఖాయమైనప్పటికీ.. అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని ఎమ్మెల్సీ ఎన్నికల పాలకొల్లు నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర అన్నారు. పాల కొల్లులో మంత్రి నిమ్మల రామా నాయుడు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కూటమి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత జగన్ ఐదేళ్ల రాక్షస పాలన నుంచి విముక్తి పొంది నేడు చంద్రబాబు ఏడు నెలల పరిపాలనలో అభివృద్ధి, సంక్షేమం దిశగా పరుగులు పెడుతున్నామన్నారు. వేదికపై టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు, బిజెపి మచిలీపట్నం పార్లమెంటు పరిశీలకుడు ఉన్నమట్ల కబర్ధి, జనసేన జిల్లా నాయకుడు తుల రామ లింగేశ్వరరావు, పాలకొల్లు పట్టణ, పాలకొల్లు, పోడూరు, యలమంచిలి మండలాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తుందితో..లాభసాటి వ్యవసాయం

విశాలాంధ్ర- ఉంగుటూరు: పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా లాభసాటి వ్యవసాయం పొందవచ్చని ఉంగుటూరు మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం వెల్లమిల్లి శివారు చిన వెల్లమిల్లి, నీలాద్రిపురం రైతు సేవ కేంద్రాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో

వ్యవసాయ ఉద్యాన పంటలు యాజమాన్య పద్ధతుల గురించి ఉద్యాన శాఖ అధికారి దేవదానం రైతులకు వివరించారు. ప్రస్తుతం పంట నమోదు కార్యక్రమం ఈనెల 20న ముగుస్తుందని, రైతులందరూ వారి పంటల వివరాలను రైతు సేవ కేంద్రంలో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

క్యాన్సర్, చిన్నపిల్లల్లో వచ్చే ఫిట్స్ పై పీఎంపీలు అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: చిన్నపిల్లల్లో వచ్చే ఫిట్స్, క్యాన్సర్ గురించి పీఎంపీ సభ్యులు అవగాహన పెంచుకొని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తెలియపరచాలని తాడేపల్లి గూడెం అవిదీప్ తల్లి పిల్లల ఆసుపత్రి ప్రముఖ వైద్యులు డాక్టర్ పి. అవినాష్ అన్నారు.

జిల్లా పి.ఎం.పి గణపవరం మండల పి.ఎం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గణపవరం మండలం సరిపల్లె సాయిబాబా గుడి ఆవరణలో పీఎంపి మండల అధ్యక్షులు మండా సత్యనారాయణమూర్తి అధ్యక్షతన క్యాన్సర్ పై అవగాహన సదస్సు జరిగింది. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా పిఎంపి అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి వి బి టి రాజు, రాష్ట్ర గౌరవ సలహాదారులు నిడమర్తి జయ సూర్య, పశ్చిమగోదావరి జిల్లా పి.ఎం.పి అధ్యక్షులు ఏ ఆర్ కె పరమేశ్వర్లు, డాక్టర్ పి. ఆశ దీప్తి మాట్లాడారు. ప్లాస్టిక్ గుట్కా ఆల్కహాల్ ధూమపానం వలన ఎక్కువ మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వి. శివ శ్రీనివాసరావు, కోశాధికారి కె.అప్పారావు, గణేష్, పానకాలు, జి. శ్రీను, బాల బాలాజీ, వెంకటరమణ, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర-ఉండి : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని జిల్లా గ్రంథాలయాల సంస్థ కార్యదర్శి ఎం. శేఖర్ బాబు అన్నారు. మండల కేంద్రమైన ఉండి గ్రంథ లయాన్ని శేఖర్ బాబు మంగళవారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. స్థానిక గ్రంథాలయ శాఖ అధికారి కృష్ణమూర్తికి పలు సూచనలు సలహాలు అందించారు. ఫైలను రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శేఖర్ బాబు మాట్లాడుతూ చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పుస్తక పఠనం ద్వారా మేధాశక్తిని పెంపొందించుకోవచ్చు అని హితవు పలికారు. పుస్తక పఠనం మానసిక ఉల్లాసం కలిగిస్తుందని తెలిపారు. ఉద్యోగాల కోసమే కాకుండా విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని తెలిపారు.

కాన్సర్ స్క్రీనింగ్ బృందానికి సహకరించండి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : జిల్లాలో నిర్వహిస్తున్న క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులకు ప్రతి ఒక్కరు సహకరించి క్యాన్సర్ బారి నుండి రక్షించుకోవా లని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.భాను నాయక్ అన్నారు. మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా భీమవరం

పట్టణంలో అంబేద్కర్ విగ్రహం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ఒకే లక్ష్యం- ఎన్నో కథలు అనే నేపథ్యంలో మేమున్నామని - మీకేంకాదని, మీ ఇంటి వద్దకు వస్తున్న కాన్సర్ స్క్రీనింగ్ బృందానికి సహకరించండి అని అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. భానునాయక్, ఏం. డిబి ప్రో గ్రాం ఆఫీసర్ ఎన్. సి. డి. డాక్టర్ సి. హెచ్. ధనలక్ష్మి, జిల్లా ఎన్.టి. ఆర్.ఆరోగ్య సేవా కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. కీర్తి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తోమాల సేవకు విరాళం

విశాలాంధ్ర - ఆలమూరు : నిత్య వైకుంఠద్వార క్షేత్రంగా విరాజిల్లుతున్న చింతలూరు శ్రీ భూ సమేత వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఈనెల 17 నుంచి జరగనున్న పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలకు ఆలమూరు వాస్తవ్యులు, పారిశ్రామికవేత్త వట్టికూటి సతీష్ బాబు కుటుంబసభ్యులు రూ.1,00,005ల భక్తి విరాళం అందించారు. ఈ మొత్తాన్ని బ్రహ్మోత్సవాల్లో నిర్వహించే తోమాల సేవ నిమిత్తం వినియోగించమని వారు తెలిపినట్టు నిర్వాహకులు తెలియజేశారు. భారీ విరాళం అందించిన వట్టికూటి సతీశ్ బాబు, వారి కుటుంబ సభ్యులను వెంకన్న భక్తులు అభినందించారు.

పర్యావరణ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - ఆలమూరు : నానాటికి పెరిగిపోతున్న కాలుష్యకారకాలను అదుపులో పెట్టి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలుపుతూ డా బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం పెదపళ్ళకు చెందిన గౌడవర్తి శ్రీనివాస్ రూపకల్పన చేసిన, హైదరాబాదుకు చెందిన పర్యావరణ పరిరక్షణ సమితి ముద్రించిన క్యాలెండర్‌ను తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మంగళవారం ఆమె స్వగృహంలో ఆవిష్కరించారు. జల, వాయు కాలుష్యం, జీవవైవిధ్యం, గ్లోబల్ వార్మింగ్, నదులు, సముద్రాలు, పర్వతాలు తదితర ప్రకృతి వనరుల విధ్వంసం, ప్లాస్టిక్ కాలుష్యం మొదలైన 12 అంశాలపై అవగాహన కల్పిస్తూ, ప్రకృతి వనరుల్ని దుర్వినియోగం చేయకుండా భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని నేటి తరానికి తెలియజేసే విధంగా ఈ క్యాలెండర్‌ను రూపొందించారు. కార్యక్రమంలో కొండల్, సృజన భారతి అధ్యక్షులు కొమ్మూరి ప్రసాద్, పర్యావరణ అంశాల రచయిత గౌడవర్తి శ్రీనివాసు పాల్గొన్నారు.

శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి అన్నదానం

విశాలాంధ్ర - గండేపల్లి : పెద్దాపురం పట్టణంలో పాండవుల మెట్ట వద్ద శ్రీ సూర్యనారాయణ స్వామి సన్నిధిలో పెద్దబ్రహ్మదేవం శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. సుమారు మూడు వేల మంది భక్తులు ప్రసాదములు స్వీకరించారు. ఆదిత్య విద్యా సంస్థల కన్స్ట్రక్షన్ డైరెక్టర్ మాడపాటి భాస్కర చంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించగా సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్, జి ప్రకాశరావు, పి గంగాధరరావు, పప్పల శ్రీనివాస్, యాదవ సంఘం నాయకులు అనుముల సత్యనారాయణ, పంచగట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఎస్ఐ మౌనిక, పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

అసంఘటిత కార్మికులను నమోదు చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : అసంఘటిత రంగ కార్మికులు ప్రతి ఒక్కరిని ఈ-శ్రమ్ పోర్టల్ నందు నమోదు చేసుకొనేలా అధికారులు వారికి అవగాహన కల్పించి గుర్తింపు కార్డులు అందజేయాలని , తద్వారా ఒనగూరే ప్రయోజనాలు వివరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అసంఘటిత రంగ కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్ నందు ఉచిత నమోదుపై అధికారులతో కలెక్టర్ పి. ప్రశాంతి శాఖల వారి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో ఈ శ్రమ పోర్టల్ నందు 6 లక్షలగాను, ఇప్పటి వరకు 3 లక్షల 20 వేల మందిని ఈ శ్రమ్ నందు రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. జిల్లా అధికారులు ఆయా శాఖల్లో పనిచేస్తున్న వారి జాబితా ప్రకారం ఈ శ్రమ్ లో రిజిస్ట్రేషన్ చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విపత్కర పరిస్థితులలో అసంఘటిత రంగ కార్మికులకు మరియు వలస కార్మికులకు సామాజిక భద్రత ,సంక్షేమ పథకాల వర్తింపు లక్ష్యంగా సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారము కేంద్ర ప్రభుత్వము ఈ-శ్రమ్ పోర్టల్ ను ప్రవేశపెట్టిందన్నారు.ఈ పథకం క్రింద నమోదుకు 16 నుండి 59 సంవత్సరముల మధ్య వయస్సు కల్గి ఉన్న భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికులు, వ్యవసాయ కూలీలు, ఇటుక బట్టీ, సున్నపు బట్టీ కార్మికులు, మత్స్యకారులు, కుమ్మరి, స్వర్ణకారులు, గౌర వృత్తిదారులు, చర్మకారులు, రజకులు, ఉపాధి కూలీలు తదితరులు అర్హులన్నారు.ఈ శ్రమ్ లో నమోదుకు ఆధార్ కార్డు నకలు, బ్యాంకు అకౌంట్ నకలు, ఆధార్ లింకు అయిన సెల్ ఫోన్ నెంబరు, నామినీ ఆధార్ కాపీ, (పుట్టిన తేది వివరముల కొరకు) ఇవ్వాలన్నారు. ఈ-శ్రమ్ పథకం క్రింది నమోదయిన కార్మికులకు ఉచిత 'UAN' గుర్తింపు కార్డు జారీ అవుతుందన్నారు. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అధికారంతో కలిసి ఈ- శ్రమ్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశం లో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, డి ఆర్ ఓ టి. సీతారామ మూర్తి, సహాయ కార్మిక కమీషనర్ బి ఎస్ ఎం వలీ, ఆర్ టి ఓ ఆర్. సురేష్, పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, డిఆర్డిఏ పిడి ఎన్ వి ఎస్ మూర్తి, డీఈఓ కే వాసుదేవరావు, డి ఎల్ డి వో లు పి. వీణా దేవి, ఈ. స్లీవా రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : కమిషనర్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల అనుసారంగా కాకినాడ జిల్లా నందు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం నిర్వహించడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జె నరసింహ నాయక్ మాట్లాడుతు ఎన్‌సిడి 3.0. సర్వే కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్ మరియు స్క్రీనింగ్‌ను, యుపిహెచ్‌సి రామారావు పేట నందు ర్యాలీ నిర్వహించి క్యాన్సర్ పై అవగాహన కల్పించడం జరిగింది, ప్రకాశం స్ట్రీట్ పోస్టల్ నగర్ కాకినాడలో క్యాంప్ నిర్వహించడం జరిగిందన్నారు.. క్షేత్రస్థాయిలో పనిచేసి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, వార్డు, గ్రామ సచివాలయం ఆరోగ్య కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఇంట్లో 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికి క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించి అనుమానిత లక్షణాలు కలవారికి స్క్రీనింగ్ పరీక్షలలో సంబంధించిన ప్రశ్నావళి ద్వారా క్యాన్సర్, మధుమేహ పరీక్షలు నిర్వహించి, దానికి సంబంధించిన వివరాలను సంబంధిత యాప్‌లో పొందుపరచడం జరుగుతుందన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్‌లో ఎవరైనా అనుమానిత లక్షణాలు కనిపిస్తే వెంటనే సంబంధిత ఆశ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌కు తీసుకొచ్చుటకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్పిడి, ఆర్బిఎస్కె పీఓ డా ఆర్ ప్రభాకర్ మరియు జిజిహెచ్ సూపర్డెంట్ డాక్టర్ లావణ్య, క్యాన్సర్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ రుక్మిణి మరియు ఎన్సిడి సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిత్య ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌కు జాతీయ సేవా పథకం

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ఎన్ఎస్ఎస్ రవితేజ జనవరి 26న ఢిల్లీలో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవాల్లో, జవహర్‌లాల్ టెక్నాలజికల్ యూనివర్సిటీ నుంచి పాల్గొన్నట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో పాల్గొని చేసినటువంటి సేవ, ప్రజలకు అనేక కార్యక్రమాలో వారు ఇచ్చిన అవగాహనా, ప్రత్యేక శిబిరాల్లో విద్యార్థులు చేసిన సేవ వంటి వాటిని పరిగణలోకి తీసుకుని జవహర్ లాల్ టెక్నాలజికల్ యూనివర్సిటీ నుండి రవితేజ ఒకడే ఎంపిక కావడం హర్షణీయమని కొనియాడారు. ఈ సందర్భంగా క్యాంపస్ లైఫ్ మేనేజ్మెంట్ డీన్ ప్రో వి సత్యనారాయణ, డా సంజీవ్ కుమార్, కన్వీనర్ డా బిహెచ్‌వి వరప్రసాద్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ ఐవీ వీరాంజనేయులు, బి రాంబాబు జూనియర్ మేనేజర్ అఫియా నాజర్, విద్యార్థులు, జాతీయ సేవ పథకం వాలంటీర్స్ రవితేజకి శుభాకాంక్షలు తెలియజేసారు.

రెడ్ క్రాస్ సేవలకు కృషి : వైడీఆర్

విశాలాంధ్ర - పెద్దాపురం : జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ సేవలను మరింత ముమ్మందుకు తీసుకువెళ్ళేందుకు నా వంతు కృషి చేస్తానని రెడ్క్రాస్ ఏపీ విభాగం నూతన చైర్మన్‌గా ఎన్నికైన వైడి రామారావు అన్నారు. స్థానిక శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాలలో మంగళవారం నూతన చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా విద్యా సంస్థల డైరెక్టర్ సీహెచ్ విజయ్ ప్రకాష్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు మాట్లాడుతూ వైడి రామారావు సేవలను కొనియాడారు. పాఠశాల డైరెక్టర్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ అజాతశత్రువు వైడీఆర్ అన్నారు. అటువంటి ఆయనకు మరింత ప్రాధాన్యతనివ్వడం అభినందనీయమన్నారు. సన్మాన కర్త వైడీఆర్ మాట్లాడుతూ పదవులు బాధ్యతను పెంచుతాయన్నారు.అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు, పాఠశాల హెద్దిలు సిబ్బంది పాల్గొన్నారు.

ముద్రగడ పద్మనాభం ఇంటిపై దాడి హేయం

విశాలాంధ్ర - రావులపాలెం : కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు ముద్రగడ పద్మనాభం ఇంటిపై దాడి హేయమైన చర్యని కొత్తపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రావులపాలెంలో ఆయన మాట్లాడుతూ ముద్రగడ ఇంటిపై జరిగిన దాడి వెనుక పక్కా కుట్ర దాగి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎసీపీ నాయకులపై దాడులు ఎక్కువ అవుతున్నాయన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న పెద్దలను గౌరవించడం మన ధర్మమని, గోదావరి జిల్లాలో అందరూ గౌరవించే ముద్రగడపై ఎన్నడూ లేనివిధంగా దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ముద్రగడ పద్మనాభం పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఎలుకల నివారణా చర్యలు

విశాలాంధ్ర - సీతానగరం: రైతులు కలిసికట్టుగా ఎలుకల నివారణా చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు అన్నారు. మండలంలో గల రాపాక గ్రామ పంచాయితీ పరిధిలో గల రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి సూర్య రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా. చల్లా వెంకట నరసింహరావు, ఎడిఎబికె మల్లికార్జున రావు, జిల్లా వనరుల కేంద్రం ఎడి ఎ ఎస్. జయరాంలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ మాధవరావు మాట్లాడుతూ ఎలుకల నివారణకు మూకుమ్మడిగా మందు పొట్లాల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎలుకల స్వభావంను తెలుసుకొని, సమగ్ర యాజమాన్యం చేపట్టాలన్నారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ అధికారులు, రైతులు ఉండవల్లి వీర వెంకట్రావు, చుండ్రు రామకృష్ణ, నంద్యాల సూరపురాజు పాల్గొన్నారు.

రథసప్తమి మహోత్సవం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి శిరిడి సాయినాథ్ ఆలయ వద్ద మంగళవారం రథసప్తమి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయం 29వ వార్షికోత్సవంలో భాగంగా రథసప్తమి నుంచి భీష్మ ఏకాదశి వరకు ప్రతిరోజు హోమాలు బాబా వారికి అభిషేకాలు అమ్మవార్లకు కుంకుమ పూజలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం రాజమం డ్రికి చెందిన ఘంటసాల ఫణి కుమార్ శర్మ ఆధ్వర్యంలో రథసప్తమి నుంచి భీష్మ ఏకాదశి వరకు వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చ కులు అగ్నిహోత్రం సత్యనారాయణ చారులు తెలిపారు. ఉదయం రథసప్తమి సందర్భంగా ప్రత్యేక పూజలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం లక్ష్మీ గణపతి హోమం మృత్యుంజయ హోమం నిర్వహిం చారు.

ఘనంగా రథసప్తమి పర్వదినం

విశాలాంధ్ర కొవ్వూరు : సూర్య భగవాన్ ని ఆరాధించిన భక్తులకు అనారోగ్యములు దరి చేరవని శాస్త్రాల ఘోషిస్తున్నాయని అర్చకులు మానేపల్లి సుందర గణేష్ శాస్త్రి అన్నారు. మంగళవారం రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొవ్వూరు పట్టణంలోని గోదావరి నది తీరం గోష్పాద క్షేత్రం నందు వేంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత సుందరేశ్వర స్వామి వారి ఆలయం నందు వేంచేసి ఉన్న సూర్య భగవానుడి ఆలయం నందు పంచామృతాభిషేకములు ఆదిత్య పారాయణం సూర్యాష్టక పట్టణం సూర్య నమస్కారములు నిర్వహించారు భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఐదుగురు అరెస్టు.. పది కేజీల గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర- కొవ్వూరు : గంజాయి తరలిస్తున్న ఐదుగురు వ్యక్తులు అరెస్టు చేసి వారి వద్ద నుండి 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని కొవ్వూరు డిఎస్పి దేవకుమార్ తెలిపారు. మంగళవారం కొవ్వూరు పట్టణంలోని డిఎస్పి కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి దేవకుమార్ మాట్లాడుతూ కొవ్వూరు పట్టణంలోని రోడ్ కం రైల్వే బ్రిడ్జి టోల్గేట్ సమీపంలో తణుకు పరిశ్రమ ప్రాంతాలకు చెందిన యువకులు గంజాయి తరలిస్తున్నారని సమాచారం రావడంతో పట్టణ ఎస్సై వారిని అదుపులోనికి తీసుకొని అరెస్టు చేయడం జరిగిందని వారు వద్ద నుండి 15 వేల రూపాయలు విలువగల పది కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు యువకులు చెడు వ్యసనాలకు బానిసలై అక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలని ఆలోచనలతో ఏజెన్సీ ప్రాంతం నుండి గంజాయిని తీసుకొచ్చి తణుకు పరిసర ప్రాంతాల్లో ప్యాకెట్లుగా చేసి విక్రయించడం జరుగుతుందన్నారు. ఐదుగురు నిందితుల్లో ఇద్దరు నిందితుల్లు పాత నేరస్థులని డిఎస్పీ తెలిపారు కోర్టు లో హాజరపరచగా రిమాండ్ విధించినట్లు తెలిపారు ఈ సమావేశంలో కొవ్వూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి విశ్వం, సబ్ ఇన్స్పెక్టర్ జగన్మోహన్రావు, సిబ్బంది పాల్గొన్నారు

కుంభమేళాకు బస్సు : ధనమ్మ

విశాలాంధ్ర - రాజోలు : 144 సంవత్సరాల తర్వాత జరుగుచున్న ప్రయోగ రాజ్ కుంభమేళాకు రాజోలు డిపో నుండి బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు డిపో మేనేజర్ ధనమ్మ తెలిపారు. ఈనెల 12న రాజోలు డిపో నుండి అత్యాధునిక టెక్నాలజీ కలిగిన 36 సీటింగ్ కెపాసిటీ కలిగిన కొత్త సూపర్ లగ్జరీ బస్సు మధ్యాహ్నం రెండు గంటలకు రాజోలు డిపో నుండి బయలు దేరుతుందని అన్నారు. ఎనిమిది రోజులు పాటు కుంభమేళా యాత్ర కొనసాగుతుందని ప్రయాణంలో ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం సాయంత్రం టిఫిన్ ఏర్పాటు చేస్తామన్నారు. ఎనిమిది రోజులకు టూర్ టికెట్ ధర కేవలంరూ.10,800 మాత్రమేనని తెలిపారు. భువనేశ్వర్, పూరి, కోణార్క్, ప్రయోగ రాజ్-కుంభమేళ, వారణాసి, అయోధ్య గయ, బుద్ధగయ, అరసవెల్లి, శ్రీకూర్మం, త్రివేణి సంగమ స్నానం, విశ్వనాథ దర్శనం, గయ పిండ ప్రధానం రాష్ట్రాలలో ఉన్న పుణ్యక్షేత్రాల సందర్శన ఈ ప్రయాణం సాగుతుందన్నారు. భక్తులు అందరు ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఎం ధనమ్మ కోరారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడు టిడిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు నియోజవర్గ టీడీపీ నాయకులు కార్యకర్తలకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజవర్గ పరిశీలకులు గొంప కృష్ణ హజరయ్యారు. ఈ సందర్భంగా పరిశీలికులు కృష్ణ మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి పార్టీల నుంచి పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్డీఏ కూటమి శ్రేణులను కోరారు. అలాగే కూటమి ప్రభుత్వము అధికారం చేపట్టాక రాష్ట్రంలో అనేక అభివృద్ధి చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానం మేరకు ఎందరో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వైపు చూస్తున్నారని, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తున్నారని అన్నారు. మేధావి వర్గమైన గ్రాడ్యుయేట్లు అందరూ రాజశేఖర్కి మద్దతు తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అమరాది వెంకట్రావు, బద్ది రామారావు, గొల్లపల్లి బుజ్జి, ఇళ్ళ అప్పారావు, పల్లా గోపి, సత్యంశెట్టి సీతబాబు, సుంకర సోమరాజు శ్రేణులు పాల్గొన్నారు.

ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్ నివారణ

విశాలాంధ్ర - పెద్దాపురం : మారుతున్న జీవన విధానం, ఆహారపు అలవాట్లతో క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదవు తున్నాయని, క్యాన్సర్ను ప్రాథమిక దశలో గుర్తించి తగిన చికిత్స పొందితే నివారణ సాధ్యమని సూర్య గ్లోబల్, టీమ్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు డా బీహెచ్ పీఎస్ వీర్రాజు పేర్కొ న్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మాధవ పట్నం రైల్వే గేటు వద్ద నున్న సూర్యగ్లోబల్ హాస్పిటల్ వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డా వీర్రాజు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి పట్ల ఆందోళన వద్దని, అవగా హనతో నివారించవచ్చని అన్నారు. ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స పొందితే 99శాతం నివారణ సాధ్యమన్నారు. ముఖ్యంగా మహిళల్లో కేన్సర్ కేసులు అధికంగా నమోదవుతు న్నాయన్నారు. క్యాన్సర్కు తమ సూర్య గ్లోబల్ హాస్పిటల్లో అత్యాధునిక సాంకేతికతతో చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. డైరెక్టర్ డా కరుణ, రాజా, ఏవో తిరుపతి రావు, వైద్యులు, పిఎంపి అసోసియేషన్ ప్రతినిధులు, నర్సింగ్ కాలేజి ప్రతినిధులు, విద్యార్థులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

విశాలాంధ్ర - జగ్గంపేట : స్థానిక పాత పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన డొక్కా సీతమ్మ క్యాంటీన్లో పేదలకు అన్నదానం చేశారు. తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం లో ట్రస్టు ఛైర్మన్, జనసేన పార్టీ నియోజ కవర్గ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, రామ చంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ పాల్గొని పేదలకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు రాజనాల శ్రీను, సూరపురెడ్డి నరేష్, మాదారపు వీరబాబు, కుంచె రాజు తదితరులు పాల్గొన్నారు.

బాబూ.. నాయనా..

హెల్మెట్లు పెట్టండి : సీఐ

విశాలాంధ్ర - అమలాపురం : బాబు మీకు దణ్ణం...మీ కుటుంబానికి మీరే పెద్ద దిక్కు వేగం వల్ల ప్రమాదాలు జరుగుతు న్నాయి. ప్రాణాలు పోతున్నాయి ఎన్నో కుటుంబాలు దిక్కులేనివి అవుతున్నాయి. బాబ్బాబు మీరు హెల్మెట్ పెట్టుకోండంటూ గెడ్డం పట్టుకుని వాహన దారులను అమలాపురం రూరల్ సీఐ ప్రశాంత్ ఆధ్వర్యంలో పోలీసులు బ్రతిమాలాడారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హెల్మెట్ ధరించి వాహనాల మీద తిరుగుతాం అంటూ వారితో ప్రతిజ్ఞ చేయించారు. సిఐ ప్రశాంత్ వాహన దారులను అడుగుతున్న తీరు చూపరుల్ని వాహనదారులను చలింప చేసింది. సర్ మీరు చెప్పేది మా బాగు కోసం మా కుటుంబాల కోసం అంటూ వాహనదారులు అక్కడికక్కడే హెల్మెట్ ధరిస్తామని ప్రమాణం చేశారు. సిఐ ప్రశాంత్ నిర్వహించిన హెల్మెట్ ధరిస్తామన్న ప్రతిజ్ఞ అమలాపురంలో చర్చనీయాంశంగా మారింది.

సామాన్యుల బడ్జెట్ :పాలూరి

విశాలాంధ్ర - కొత్తపేట : పేదలకు, సామాన్య కుటుంబాలకు, రైతులకు, మహిళలకు, యువకులకు, నిరుద్యోగులకు సానుకూలమైన బడ్జెట్ దేశానికి ఇచ్చారని, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ నారాయణ(జేపీ) అన్నారు. భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశి ఆదేశాల మేరకు కొత్తపేటలో థాంక్యూ నరేంద్ర మోదీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తొలుత కొత్తపేట పోస్ట్ ఆఫీస్లో పోస్ట్ మాస్టర్ విఠల్ నాధ్కి థాంక్స్ మోదీ జీ పోస్టు కార్డులు యువ మోర్చా కార్యకర్తలతో కలిసి ఇవ్వడం జరిగింది. అనంతరం బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి జయ ప్రకాష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో నిర్మల సీతారామన్ 2025-26 కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బడ్జెట్ ఈ బడ్జెట్ మహిళలకు, రైతులకు, యువకులకు, నిరుద్యోగులకు, పేదలకు, సామాన్య కుటుంబాలకు ఉపయోగపడే బడ్జెట్గా రూపొందించినందుకు నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రజల నుంచి పోస్ట్ కార్డు ద్వారా నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలియజేస్తూ ఉత్తరాలు పంపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా మండల అధ్యక్షుడు వలపశెట్టి కిరణ్ తేజ్, పెరబత్తుల విగ్నేష్, దూలం ప్రకాష్, దూలం మనోజ్, దూలం శివ, వెంకీరెడ్డి సందీప్, కొండశెట్టి బాలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రథసప్తమి వేడుక

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం రథసప్తమి పండుగ పురస్కరించుకుని అత్యంత వైభవంగా స్వామివారిని సూర్యప్రభ వాహనంపై మేళ తాళాలతో బాణాసంచా కాల్పుల నడుమ పెద్ద సంఖ్యలో భక్తులతో ఊరేగించారు. రథసప్తమి సందర్భంగా మాడ వీధులలో సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమా లలో అత్యంత భక్తి శ్రద్ధలతో సూర్య నమస్కారాలు నిర్వహించి భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు వితరణ నిర్వహించినటువంటి డిప్యూటీ కమిషనర్ నల్లాం సూర్య చక్రధరరావు, అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

నష్టపరిహారం అందించాలని వినతి

విశాలాంధ్ర - అమలాపురం/యానాం : పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావును మత్స్యకార నాయకులు పెదసింగు లక్ష్మీనరసింహస్వామి ఆధ్వర్యంలో డా బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, ఆదుర్రు ది ఇన్ల్యాండ్ మెరైన్ అండ్ ఫిషర్మెన్ కోఆపరేటివ్ సొసైటీ లి సభ్యులు మంగళ వారం కలిసారు. ఈ సందర్భంగా మల్లాడి కృష్ణారావును యానాంలోని ఆయన స్వగృహంలో కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. మామిడికుదురు మండలంలో 18 సొసైటీల సభ్యులు సుమారుగా 1500 మంది మత్స్యకార కుటుంబాల జీవనోపాధి సాగిస్తున్నాయన్నారు. అందులో భాగంగా మా గ్రామంలో సుమారు 110 మత్స్యకార కుటుంబాలు ఉన్నాయని, తమకు చేపల వేట ముఖ్య జీవనోపాధి అని, సముద్రం, గోదావరి, కాలువలో దొరికే మత్స్యసంపదపై ఆధారపడి జీవిస్తున్నామన్నారు. తమకు యస్ యానాం, ఓడలరేవు ఓయన్జిసి వారి కార్యకలాపాలు వలన నిత్యము జీవనోపాధికి అపారనష్టము వాటిల్లుతుందని, సముద్రం లోపల ఓఎన్జిసి రిగ్గులపై మరియువైపు లైన్లపై వలలు పడిపోయి పూర్తిగా ధ్వంసమైపోతున్నాయని, దీంతో మా జీవనోపాధి కోల్పోయి మా కుటుంబాలు పోషించుకోలేని పరిస్థితులలో ఉన్నామని, కావున కారిడార్లో కెమికల్స్ ఫ్యాక్టరీలు నిర్మించుటకు పునరాలోచించాలని పేర్కొన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో వున్న గాడిమొగ, మల్లవరం రిలయన్స్ జీఎస్పిసిలు ద్వారా ఆయా ప్రాంతాల్లో ఉన్నటువంటి 66 గ్రామాల మత్స్యకారులకు ఇస్తున్న విధంగా ఓయన్జిసి ద్వారా నెలకు 15,000లు చొప్పున నష్టపరిహారం మా గ్రామ మత్స్యకారులకు ఇప్పించాలని కోరారు. దీనిపై పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి త్వరలోనే కృషిచేస్తానని తెలిపారు. మల్లాడిని కలిసిన వారిలో ఆదుర్రు ది ఇన్ ల్యాండ్ మెరైన్ అండ్ ఫిషర్మన్ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ బొమ్మిడి హరిబాబు, లూటుకుర్రు ది మెరైన్ అండ్ ఫిషర్మన్ కో.ఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ చింత శ్రీను, బొమ్మిడి పాలెం ప్రెసిడెంట్ బొమ్మిడి నాగేశ్వరరావు, అప్పనపల్లి సొసైటీ ప్రెసిడెంట్, సభ్యులు అంగాని రాంబాబు తదితరులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన
ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
12/ఎ 01, 13వ అంతస్తు, పరిణి క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బాంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051,ఫోన్: 022-62728500, CIN: U65922KL2010PLC025624, ఇ-మెయిల్: muthoot@muthoot.com, వెబ్సైట్: www.muthoothousing.com
muthoot HOUSING FINANCE
మేము "డి.నెం:25-6-2/2, వార్డ్ నెం.15, గంజాం స్ట్రీట్, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, కాకినాడ మండలం, కాకినాడ, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 533001" చిరునామాలోని మా కాకినాడ బ్రాంచ్ను 9 మే,2025 నుండి మూసి వేస్తున్నాము/ మారుస్తున్నాము.
బ్రాంచ్ యొక్క కొత్త చిరునామా: "ఆఫీస్ నం:12-2-27 (పాతది) & ఆఫీస్ నం: 12.2.32 (కొత్తది), వార్డ్ నెం:10, రెండవ అంతస్తు, దంటువారి వీధి, సూర్యారావు పేట, కాకినాడ మునిసిపాలిటీ, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533001".
ఏవైనా వివరణలు లేదా సహాయం కోసం కస్టమర్లు తమ ప్రస్తుత శాఖను 9 మే 2025 వరకు సంప్రదించవచ్చు.

వైద్యులు సమయపాలన పాటించాలి : కలెక్టర్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సమయపాలన ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ పీ. ప్రశాంతి స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం స్థానిక ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలోని జనరల్ వార్డ్, పిల్లల వార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పీ ప్రశాంతి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు కోసం దిగువ, మధ్య తరగతి ప్రజలు వైద్య సేవలు పొందేందుకు రావడం జరుగుతుందని తెలిపారు. వారికి వైద్య సేవలు అందించేందుకు వైద్య, వైద్యేతర సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. అందులో భాగంగా వైద్య అధికారులు, ఇతర అనుబంధ విభాగాల సిబ్బంది సమయ పాలన ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. జనరల్ వార్డు ను సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. జనరల్ వార్డ్ మెడిసిన్ విభాగంలో ఉదయం షిఫ్ట్ లో విధులు నిర్వహించాల్సిన సిబ్బంది గైర్హాజరుపై అటెండన్స్ రిజిస్టర్ పరిశీలించారు. అనంతరం పిల్లల వైద్య సేవల విభాగాన్ని సందర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన జనరల్ మెడిసిన్ విభాగం కి చెందిన ఇద్దరు గైర్హాజరుపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానంగా మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలోని వైద్యులు సేవలు అందిస్తున్నట్లు, ఈ క్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇరువురి అనుమతితో సెలవు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి గా సూపరింటెండెంట్ కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు డాక్టర్లు అందుబాటులో ఉండాలన్నారు. ఈ సందర్శన సమయంలో కలెక్టర్ వెంట జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. లక్ష్మి సూర్య ప్రభ , కే ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి. భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గన్ని భాస్కరరావుకు సిఎస్ఆర్ అవార్డు

విశాలాంధ్ర - రాజానగరం : అంతర్జాతీయ స్థాయిలో సమాజ అభివృద్ధి కోసం వృత్తిపరంగా స్వచ్ఛంద సేవలో పాల్గొనడం,సమాజ అభివృద్ధి,ప్రజా ప్రయోజనం కోసం లాభాపేక్షలేని సంస్థలకు అందించే అరుదైన కార్పొరేట్ సామాజిక బాధ్యత(సిఎస్ఆర్) అవార్డును జిఎస్ఎల్ విద్యాసంస్థల చైర్మన్, ప్రముఖ వైద్యులు డాక్టర్ గన్ని భాస్కరరావు అందుకున్నారు. ముంబయి మహానగరంలో మహారాష్ట్ర గవర్నర్ సిపి.రాధాకృష్ణన్ చేతుల మీదుగా జిఎస్ఎల్ సంస్థల వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు సిఎస్ఆర్ హీరోస్ 2025' అవార్డును మంగళవారం అందుకున్నారు. ఈ సందర్భంగా జిఎస్ఎల్ సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి నవీన్ విశాలాంధ్రతో చరవాణిలో మాట్లాడుతూ ప్రముఖ దినపత్రిక నవభారత్ టైమ్స్ మంగళవారం ముంబాయిలో నిర్వహించిన నాల్గవ నవభారత్ సిఎస్ఆర్ సమ్మేళనంలో ఈ అవార్డులు ప్రదానం చేశారన్నారు. వేర్వేరు రంగాల్లో కృషి చేసిన 33మంది ప్రముఖులను అవార్డులతో సత్కరించారన్నారు. సంస్కృతి పరిరక్షణ, పశుపోషణ, ప్రోత్సాహాల్లో సేవలు చేస్తున్నందుకు డాక్టర్ గన్నిను ఈ అవార్డుకు ఎంపిక చేశారన్నారు. సిఎస్ఆర్ అవార్డు అందుకున్న గన్ని భాస్కరరావుకు అభినందనలు చెప్పారు. అవార్డుల కార్యక్రమంలో గవర్నర్ రాధాకృష్ణన్ తో పాటు మేఘశ్రీ ట్రస్టీ సీమా సింగ్, నవభారత్ గ్రూప్ డైరెక్టర్ వైభవ్ మహేశ్వరి, బజాజ్ ఫౌండేషన్ చైర్మన్ శిశిర్ బజాజ్ తదితర కార్పొరేట్ దిగ్గజాలు పాల్గొన్నట్లు తెలిపారు.

కుంభమేళాకు బస్సులు ప్రారంభం

విశాలాంధ్ర - రాజమండ్రి రూరల్ : ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో 45 రోజుల పాటు జరగనున్న మహా కుంభ మేళాకు ప్రయాణికుల సౌకర్యార్థం తొలిసారిగా మూడు బస్సులను ప్రారంభించినట్లు తూర్పు గోదావరి జిల్లా ప్రజా రవాణా అధికారి కె.షర్మిల అశోక అన్నారు. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలోని ఏపీఎస్ ఆర్టీసీ డిపో నుండి మహా కుంభమేళా మహా ఉత్సవానికి మూడు సూపర్ లగ్జరీ బస్సులు బయలుదేరినట్లు చెప్పారు. ఒక్కొక్క బస్సులో 36 మంది భక్తులు బయలుదేరినట్లు చెప్పారు. ఈ యాత్రలో భక్తులకు భువనేశ్వర్, పూరి, కోణార్క్, గయా, బుద్ధగయ ,వారణాసి,అరసవిల్లి క్షేత్రాలు మీదుగా యాత్ర జరుగుతుంద న్నారు. ఈ నెల 12కి యాత్ర పూర్తి చేసుకుని బస్సులు తిరిగి రాజమహేంద్రవరం చేరుకుంటాయని చెప్పారు.డిపో మేనేజర్ ఎస్.కె.షబ్నం మాట్లాడుతూ మొదటి సారి బస్సులు మూడు బస్సులు వేశామని ,అలాగే ఈ నెల 14న ఒక బస్సు,18న రెండు బస్సులు పంపిస్తున్నట్లు చెప్పారు. తొలుత జిల్లా ప్రజా రవాణా అధికారి కె.షర్మిల అశోక జెండా ఊపి యాత్ర బస్సులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం డిపో ట్రాఫిక్ సిబ్బంది,గ్యారేజ్ సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

భవిత సేవలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - పెద్దాపురం : విభిన్న ప్రతిభా వంతులకు ప్రభుత్వం భవిత సెంటర్ల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవా లని పెద్దాపురం మండల విద్యాశాఖాధికారి వీఆర్కే చౌదరి అన్నారు. స్థానిక మహాత్మాగాంధీ మున్సిపల్ పాఠశాలలోని భవిత సెంటర్ విభిన్న ప్రతిభావంతులకు అందిస్తున్నసేవలపై మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ చౌదరిజి మాట్లాడుతూ విభిన్న ప్రతిభా వంతులకు విద్యాశాఖ ద్వారా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం విభిన్న ప్రతిభావంతుడైన విద్యార్థికి అందిస్తున్న ఫిజియోథెరపీ ప్రక్రియను పరిశీలించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భవిత ఉపాధ్యాయుడు దుర్గాప్రసాద్రెడ్డి, ఆనందరావు, పాఠశాల హెచ్ఎం శివజ్యోతి, ఫిజియోథెరపీ వైద్యులు అపర్ణ, భవిత సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
A.S.No.29/2024
Between
పెనుమత్స రామరాజు ... అప్పిలెంట్
మరియు
దాట్ల వెంకట సీతారామరాజు & అదర్స్
S/o రంగరాజు, 65 సం॥, బిజినెస్, కొమరగిరిపట్నం అల్లవరం మండలం ... రెస్పాండెంట్స్

యీ నెంబరు దావాలో పై అప్పిలెంట్ మీపై యీ నెంబరు అపీలు దాఖలు చేయగా శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు అపీలు నోటీసులు పంపించినను తీసుకొనచున్నందున ది. **06-2-2025** సం॥ తేదీ వాయిదా తేది అని మీకు తెలియజేయడమైనది. వాయిదా తేదిన **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట హాజరై మీకు ఆక్షేపణలు ఉన్నచో తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని యిందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

చింతపల్లి అజయ్ కుమార్
అడ్వకేట్, విద్యుత్‌నగర్, అమలాపురం. ఫోన్: 9849864699
అమలాపురం
03-2-2025

Public Notice

Known to all that applicant Shaik Syed Baji, S/o. Shaik Subhan Ali Ghouse and Co-Applicants Shaik Mahammad Unnisa, W/o Shaik Subhan Ali Ghouse have been sanctioned a Housing Loan by Repco Home Finance Ltd., for LAP/Prosperity

West Godavari District, Poduru Mandal, Achanta Sub-Registry. Panditha Villuru village taluk. Panditha Villuru Panchayathi, village site. Door No. 3-28. Daba house bounded by,R.S.No.195-1A

EAST	**: Shaik Zahir and Changalvala Rama Seshamma**	**47-3 ft**
WEST	**: Site belongs to A-sharer**	**47-3 ft**
NORTH	**: Site belongs to Nagumalli Brahmam**	**22-8 ft**
SOUTH	**: Road**	**22-0 ft**

Within the above boundaries **117-7-24** square yards or **98 square meters of site and with 360 sft.,** plinth area Daba house therein and with all usual and easumentary rights including current **service No.294** is in favor of **Shaik Syed Baji and Shaik Mahammad Unnisa** and the same to mortgaged by in favour of Repco Home Finance ltd., Tanuku Branch to avail Housing loan for LAP/Prosperity of **Rs.10,00,000/-** anybody having interest or claims over the property shall intimate to us with in **7 days** from the date of this publication inwriting.

S Sri Ramachandra Murthy, Advocate
Office : D No.78-14-16, SBI Colony, Symala Nagar, Rajahmundry.

లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు :ఆర్డీవో

విశాలాంధ్ర - కాకినాడ : మంగళవారం కాకినాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో ఎస్ మల్లిబాబు అధ్యర్యంలో వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి సబ్ డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ, డివిజన్ స్థాయి పీసీ, పీఎన్‌డీటీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టామన్నారు. ఆల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగనిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, డివిజన్ స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాకినాడ డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందిన 117 స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఏప్రిల్ నెల నుంచి జనవరి 13 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా 216 స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. డిఐఒ డా కెవి సుబ్బ రాజు , గైనకాలజిస్ట్ డా కె రోజా ప్రియ, సిహెచ్‌సి, పిఠాపురం, జీజీహెచ్ రేడియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా నురునిస్సా బేగం, వన్ టౌన్ ఎస్ఐ, సిహెచ్‌సిహెచ్ కుమార్, వి వరలక్ష్మి, పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలపై బైక్ ర్యాలీ

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపిఎస్, కాకినాడ SDPO(ASP) దేవరాజ్ మనిష్ పాటిల్ ఆధ్వర్యంలో కాకినాడ ట్రాఫిక్ CIs 'యన్ రమేష్, డి రామారావు, ఎస్సైలు,వారి సిబ్బంది, L&O సిఐలు, ఎస్సైలు , వారి సిబ్బంది, మెడికోవర్ హాస్పిటల్ డాక్టర్స్ అండ్ స్టాఫ్ కాకినాడ పట్టణంలో నివసిస్తున్న, కొంతమంది ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి హెల్మెట్ ధరించి ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ యొక్క ర్యాలీని 'రోడ్ భద్రత మాసోత్సవాలలో' మరియు వరల్డ్ కాన్సర్ డే సందర్భంగా హెల్మెట్ అవేర్నెస్ మరియు ట్రాఫిక్ నియమాలపై అవగాహన నిమిత్తం ఈ బైక్ ర్యాలీని నిర్వహించినారు. రోడ్ యాక్సిడెంట్లను తగ్గించాలని/ నిర్మూలించాలనే ఉద్దేశంతో టూ వీలర్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఈ యొక్క బైక్ ర్యాలీని కాకినాడ జిల్లా మెడికవర్ హాస్పిటల్ నుంచి ఆచ్చంపేట జంక్షన్ -ఎస్పీ కార్యాలయం-భానుగుడి -2 టౌన్ బ్రిడ్జి-మెయిన్ రోడ్-జగన్నాధపురం బ్రిడ్జి-వార్ఫ్ రోడ్డు-జడ్పీ సెంటర్ వద్ద ఈ బైక్ ర్యాలీని నిర్వహించారు.

సూర్యనారాయణను దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఏలేశ్వరం : రథసప్తమి సందర్భంగా ఏలేశ్వరం మండల అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహామూర్తి(బుజ్జి) ఆహ్వానం మేరకు మండలంలోని పెద్దనాపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఉషా ఛాయా పద్మిని సమేత శ్రీ సూర్యనారాయణ స్వామిని ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ హాజరయ్యారు. స్వామివారి 50వ దివ్య కళ్యాణ మహోత్సవంనకు హాజరైన ఎమ్మెల్యే సత్యప్రభకు శాస్త్రోక్తంగా వేద మంత్రాల నడుమ స్వాగతం పలికారు. వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరంకి మొదటి ప్రాధాన్యత ఓటేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పేరాబత్తుల రాజశేఖరం గెలుపు కోసం కృషి చేయాలన్నారు.

వైభవంగా కల్యాణం నిర్వహిస్తాం : సున్న

విశాలాంధ్ర - పిఠాపురం : పిఠాపురం పట్టణంలో పురాతనంగా ప్రసిద్ధిగాంచిన కుంతీ మాధవస్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని మీడియా సమావేశంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సున్న శ్రీరాములు తెలిపారు. 6 నుంచి 13 వరకు కళ్యాణ్ మహోత్సవాలు అత్యంత వైభవంగా, దేదీప్యమానంగా జరుపుతున్నామన్నారు. కుంతీ మాధవ స్వామి భక్త బృందం, ఆలయ అధికారులు సారథ్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. భక్తులందరూ స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కార్యక్రమాలను తిలకించాలని కోరారు. 6న గురువారం ఉదయం ఐదు గంటల నుండి పంచామృతఅభిషేకం, గ్రామోత్సవం జరుగుతుందన్నారు. ఈ రథోత్సవానికి భక్తులు యావన్మంది పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు చక్రవర్తుల నరసింహాచార్యులు, దేవస్థానం మాజీ చైర్మన్ కంచర్ల రాంబాబు, విశ్వ హిందూపరిషత్ నాయకుడు దువ్వ వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు కోలా సాయి, పాల్గొన్నారు.

మహిళలపై అత్యాచారానికి పాల్పడే నిందితులను ఉరితీయాలి

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా సమితి డిమాండ్

విశాలాంధ్ర-ఏలూరు: మహిళలపై అత్యాచారానికి పాల్పడే నిందితులను వెంటనే ఉరి తీయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్.ఎఫ్.ఐ. డబ్ల్యూ.) ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వరక శ్యామల, మన్నవ యామిని మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అయోధ్యలో ఈనెల 2న ఒక దళిత యువతిపై అత్యాచార సంఘటన చోటు చేసుకోవడం సభ్య సమాజానికి సిగ్గుచేటన్నారు. 22 ఏళ్ల ఓయువతి గురువారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని, శనివారం మృతదేహాన్ని పోలీసులు అత్యంత దారుణమైన స్థితిలో గుర్తించారని, కాళ్లు చేతులు విరగ్గొట్టి కళ్ళు పీకి, మర్మాంగాల్లో కర్ర ఉనట్లు తెలిందని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత భయానకంగా ఆ మహిళను హింసించి, అత్యాచారానికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హత్యాచారాలకు పాల్పడిన నిందితులను తక్షణం విచారించి, ఉరిశిక్ష వేస్తేనే తప్ప ఇలాంటి దాడులు ఆగవన్నారు. పశ్చిమ బెంగాల్ లో డాక్టర్ హత్య కేసులో మహిళా, విద్యార్థి సంఘాలు ఎన్నో పోరాటాలు చేసినప్పటికీ, దేశంలో ఏదో ఒక చోట మహిళలు లైంగిక దాడులు, అత్యాచారాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం మహిళలకు ఏ విధమైన రక్షణ కల్పిస్తుందో జరిగిన సంఘటనలు తేట తెల్లం చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఇటీవల కొవ్వూరులో ఇంటర్ చదువుతున్న విద్యార్థినిపై లైంగిక దాడి జరిగి,హత్యా ప్రయత్నానికి పాల్పడిన వారిని కూడా కఠినంగా శిక్షించాలన్నారు. గుంటూరులో 65 సంవత్సరాలు వద్దురాలపై అత్యాచారం చేసిన యువకుడును కఠినంగా శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. చిన్న పిల్లలు, మహిళలుపైన జరుగుతున్న అత్యాచారాలను హింసను అరికట్టే విధంగా కఠినమైన చట్టాలను చేసి, అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఎలుకల నివారణకు చర్యలు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : రైతులు తమ పంట నష్ట శాతం తగ్గించుకునేందుకు తీసుకునే చర్యల్లో ఎలుకల నివారణ ముఖ్యమని మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి అన్నారు. మండలంలోని మంగళవారం సి రాయవరం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో జ్యోతి మాట్లాడుతూ సామూహిక ఎలుకల నిర్మూలన కోసం ముందుగా పొలంలో ఎలుకల సజీవ బొరియలను గుర్తించాలన్నారు. అదేవిధంగా ఎలుకలు వరి దుబ్బులను ఏటవాలుగా 45 డిగ్రీల కోణంలో, నీటి మట్టం పైభాగంలో కత్తిరించి పంట నష్టం కలిగిస్తాయని ఆమె తెలిపారు. ఈ ఆనవాళ్లను బట్టి తదుపరి మండలంలో అన్ని గ్రామాలలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రాజకీయ నాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రిజర్వ్ ఫారెస్ట్‌లో కార్చిచ్చు

- ఐదు హెక్టార్లలో అలుముకున్న మంటలు
- మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది
- స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - రాజానగరం : తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలంలోని దివాన్ చెరువు అటవి శాఖ పరిధిలోని బ్రిడ్జి కౌంటీ సమీపంలోని రిజర్వ్ అటవీ ప్రాంతం మంగళవారం అగ్ని ప్రమాదం సంభవించింది. సుమారు ఐదు హెక్టార్ల పరిధి మేరకు మంటలు వ్యాపించి ఎండిన ఆకులు కాలి బూడిదయ్యాయి. అగ్నిప్రమాదం సంఘటన తెలుసుకున్న జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి స్పందించి అటవీశాఖ అధికారులు, అగ్నిమాపక అధికారులను అప్రమత్తం చేశారు. దీంతో సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది జిల్లా అగ్నిమాపక అధికారి మార్టిన్ లూథర్ కింగ్, అసిస్టెంట్ అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ నేతృత్వంలో కోరుకొండ, రాజమహేంద్రవరం నుండి అగ్నిమాపక శకటాలు హుటాహుటిన చేరుకొని మంటలను అదుపు చేశారు. దివాన్ చెరువు రిజర్వ్ అటవీ ప్రాంతంలో సంభవించిన అగ్ని ప్రమాద ప్రాంతాన్ని మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణా కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణా మాట్లాడుతూ అగ్ని ప్రమాదానికి గల కారణాలను విచారణ జరిపిస్తామని చెప్పారు. సంబంధిత ఫారెస్ట్ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది సమయస్ఫూర్తితో వెంటనే స్పందించడం వలన భారీ ప్రమాదం తప్పిందన్నారు.

రహదారి తక్షణమే నిర్మించండి : మన్నవ

విశాలాంధ్ర- కైకలూరు: కొల్లేరు పెదవకలంక నుంచి సిద్ధాంతం వరకు కొల్లేరు గ్రామాల ప్రజలకు ఉపయోగపడే విధంగా రహదారిని తక్షణమే ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకొని నిర్మించాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం పెనుమాక లంక గ్రామంలో మూడు నాలుగు గ్రామాలకు చెందిన కొల్లేరు పెద్దల సమావేశం పెనుమాక లంక గ్రామ సర్పంచ్ ముంగర నాగరాజు అధ్యక్షతన జరిగింది. సిద్ధాంతం నుంచి పెదవాక లంక వరకు ఆర్ అండ్ బి రోడ్డు అని రెవెన్యూ రికార్డుల్లో ఉన్నప్పటికీ అభయ అరణ్య అధికారులు రోడ్డు నిర్మాణానికి సహకరించడం లేదని ప్రజాప్రతినిధులు పేర్కొనడం బాధాకరంగా ఉందని సమావేశంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య ఆవేదన వ్యక్తం చేశారు. కొద్దిపాటి వర్షం పడిన పెనుమాకలంక, చుట్టుపక్కల గ్రామాల నుండి ఏలూరుకి ఆసుపత్రులకు కానీ,పాఠశాలలు, కళాశాలలకు వెళ్లడానికి రహదారి సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ప్రజలు పడుతున్నారని సమావేశంలో పాల్గొన్న కొల్లేరు పెద్దలు సిపిఐ నాయకుల దృష్టికి తీసుకుని వచ్చారు. గ్రామంలో కొల్లేరు సరస్సు ఆక్రమణలతో పూడికపోవటం వల్ల సరస్సులో నీరు లేక చేపల లేక కొల్లేరు మీద ఆధారపడి బతికే వందలాది మంది పేదలకు ఉపాధి లేక అనేక ఆర్థిక ఇబ్బందులతో ఇతర ప్రాంతాలకు ఉపాధి కోసం వలసలు వెళ్తున్నారని వారు తెలిపారు. పెనుమాకలంక చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు సిద్ధాంతం నుండి పెద్దవాక లంక వరకు రహదారి ఏర్పాటుకు కొల్లేరులో పూడికతీయుటకు సహజసిద్ధమైన చేపల పెంపకానికి మరి కొల్లేరు ప్రజల జీవనోపాధికి అవకాశం కల్పించుటకు సిపిఐ పార్టీగా రాష్ట్ర ప్రభుత్వంతోనూ జిల్లా కలెక్టర్ తోను స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడడం జరుగుతుందని కొల్లేరు ప్రజలకు కృష్ణ చైతన్య భరోసా ఇచ్చారు. పెనుమాక లంక తదితర గ్రామాల కొల్లేరు ప్రజలకు, వారి సమస్యల పరిష్కారానికి సిపిఐ చేపట్టే కార్యక్రమంలో కొల్లేరు పెద్దలు మరియు ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు, ఏఐటియుసి నాయకులు భజంత్రీ శ్రీనివాసరావు, కొల్లేరు గ్రామాల పెద్దలు ఘంటసాల నాగరాజు, ముంగర బాజీ, బలే కాసులు, గంగుల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌ను భీమవరంలోనే ఉంచాలి : అఖిల పక్షం



విశాలాంధ్ర -భీమవరం: జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ స్థలం మార్పుపై జరుగుతున్న ప్రచారంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కలెక్టరేట్ భీమవరంలోనే ఉంటుందని భీమవరం ఎం.ఎల్.ఏ పులపర్తి రామాంజనేయులు స్పష్టం చేస్తూ హామీ యిచ్చారని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి జె.ఎన్.వి గోపాలన్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో అఖిల పక్ష నాయకులు, ప్రజా సంఘాల నేతలు ఎమ్మెల్యేను కలిసి కలెక్టరేట్‌ను భీమవరంలోనే ఉంచాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కలెక్టరేట్ స్థల మార్పుపై జరుగుతున్న ప్రచారంపై ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని ఎమ్మెల్యేకు వివరిం చారు. ఈ ప్రచారంపై సిపిఎం ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలు కలుపుకుని అఖిల పక్షంతో గత నెల 31న రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అందులో భాగంగా మంగళవారం ఎం.ఎల్.ఏ ను కలిసినట్లు చెప్పారు. ప్రజలకు అనువుగా ఉన్న స్థలంలోనే కలెక్టరేట్‌ను ఏర్పాటు చెయ్యాలని కోరామని చెప్పారు. ఎం.ఎల్. ఏ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ కలెక్టరేట్ ప్రజలందరికీ అనువుగా ఉన్న ప్రాంతంలోనే ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలోనే జిల్లా కలెక్టర్‌తో కలిసి స్థలాలను పరిశీలించనున్నట్లు తెలిపారు. మార్కెట్ యార్డులోనే చూస్తున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పట్టణ నాయకులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాంప్రసాద్, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి లంకా కృష్ణ మూర్తి, వైఎస్ఆర్‌సీపీ పట్టణ అధ్యక్షులు రామరాజు, మాజీ జడ్పీటీసీ చినమిల్లి వెంకట్రాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.వాసు దేవరావు, ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కె.మహంకాళి తదితరులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ పోటీలలో నన్నయ ఖ్యాతి చాటిచెప్పాలి : వీసీ

విశాలాంధ్ర - రాజానగరం : క్రీడాకారులు క్రమశిక్షణతో తమ ప్రతిభను కనబరిచి, తదుపరి జరిగే సౌత్‌జోన్ పోటీలలో నన్నయ విశ్వవిద్యాలయం ఖ్యాతిని నలుదిశలు చాటిచెప్పాలని ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య వై. శ్రీనివాస రావు అన్నారు. మండలంలోని ఆదికవి నన్నయ వర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరగనున్న ఇంటర్ కాలేజియేట్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్ కం టీం సెలక్షన్స్‌ను వర్సిటీ వీసీ ఆచార్య వై శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌కు ఆదికవి నన్నయ యూనివర్సిటీ అనుబంధ కళాశాలలో నుంచి హాజరైన క్రీడాకారులను విసి ఆచార్య శ్రీనివాసరావు పరిచయం చేసుకుని, టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. వీసీ మాట్లాడుతూ టోర్నమెంట్స్ నాకౌట్ కం లీగ్ పద్ధతిలో నిర్వహించినట్లు చెప్పారు. ఈ టోర్నమెంట్ నిర్వహించడానికి ఈస్ట్ గోదావరి హ్యాండ్ బాల్ అసోసియేషన్ రిఫరీ బోర్డు చైర్మన్ పి దిలీప్ కుమార్ ఇతర రెఫరీలు పాల్గొని సామరస్య వాతావరణంలో పోటీలను నిర్వహించారన్నారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరచిన క్రీడాకారులు తమిళనాడులోని సేలంలోని పెరియార్ యూనివర్సిటీ జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొంటారన్నారు. ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుబ్బారావు, అబ్జర్వర్ వివిస్ దేవానంద్, సెలక్షన్ కమిటీ మెంబర్స్ పి.శ్రీను, సిహెచ్ అంజిబాబు, ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులుడాక్టర్ బి.రాంగోపాల్ , అధ్యాపకులు పాల్గొన్నారు.

న్యూడ్ వీడియోస్ ఉన్నాయని బెదిరించి... నగదు దోపిడీ

విశాలాంధ్ర కొవ్వూరు : నిడదవోలు పట్టణానికి చెందిన నందిని బీఎస్సి కంప్యూటర్ చదువు పూర్తి చేసి ఉద్యోగరీత్యా హైదరాబాద్లో సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ కూకటపల్లిలోని గాయత్రి ఉమెన్ హాస్టల్ ఉండేదని, అక్కడే తన చిన్ననాటి స్నేహితురాలు అనూషదేవి పరిచయం అయ్యింది. తరువాత గుంటూరుకు చెందిన దేవ నాయక్ అలియాస్ సాయికుమార్‌ను తన భర్త అని అనూషదేవి పరిచయం చేసినట్లు, కొంతకాలం తర్వాత అనూష దేవి భర్త దేవనాయక్ నందినికి ఫోన్ చేసి బాత్రూంలో స్నానం చేసేటప్పుడు తీసిన న్యూడ్ వీడియోలు తన వద్ద ఉన్నట్లు వీడియోలను మాధ్యమాలలో పెట్టకుండా ఉండాలంటే కొంత డబ్బును నాయక్ డిమాండ్ చేశాడని, నాయక్ బెదిరింపులతో నందిని కుటుంబ సభ్యులు అనేకసార్లు దఫ దఫాలుగా సుమారుగా రెండు కోట్ల 53 లక్షల 76 వేల తీసుకున్నాడని, అయినప్పటికీ వేధింపులను ఇప్పటికీ ఆపకపోవడంతో నందిని ఫిర్యాదు చేసినట్లు డీఎస్పీ జి దేవకుమార్ తెలిపారు. ముద్దాయి నాయక్ ఈ డబ్బుతో గుంటూరు సమీపంలో చిన్న కాకానిలో 40 లక్షలతో అపార్ట్మెంట్ తీసుకున్నట్లు నిడదవోలు పోలీసులు గుర్తించారు. 75 లక్షలు నగదును, సుమారుగా కేజీ పైగా బంగారంను పోలీసులు స్వాధీనం చేసుకుని ముద్దాయిని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించినట్లు డీఎస్పీ దేవకుమార్ తెలిపారు. పలువురు పాల్గొన్నారు.